# జనవాహిని



8లో
గుంటూరు కారంలో మీనాక్షి లుక్ విడుదల

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -75 శుక్రవారం 5-1-2024 పేజీలు -4. వెల రూ.2/-

## కాళేశ్వరంలో బిజెపి వాటా నిరూపించాలి



- సిబిఐ విచారణ ఎందుకు కోరడం లేదు
- అభయహస్తం దరఖాస్తుల పేరుతో టైమ్‌పాస్
- రాహుల్‌కు ప్రధాని ఛాన్స్ లేదన్న కిషన్ రెడ్డి

వివరాలు 2లో

## దేశంలో విస్తరిస్తున్న కరోనా కొత్త కేసులు

24 గంటల వ్యవధిలో 760 కొత్త కేసులు నమోదు



2లో

## వ్యతిరేక పార్టీలో ఎవరు చేరినా విపక్షమే

-వారిని విపక్షనేతగానే చూస్తాం...నిలదీస్తాం

- షర్మిల కాంగ్రెస్‌లో చేఇకపై పెద్దిరెడ్డి వ్యాఖ్య



వివరాలు 2లో

## కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల

- రాహుల్ సమక్షంలో కండువా కప్పిన ఖర్గే
- కాంగ్రెస్ అతిపెద్ద సెక్యులర్ పార్టీ అన్న షర్మిల
- పార్టీ ఆదేశిస్తే..అండమాన్ వెళ్లమన్నా వెళతా
- తండ్రి వైఎస్ అడుగుజాడల్లో నడుస్తానని ప్రకటన
- రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే కోరిక




న్యూఢిల్లీ,జనవరి4 జనవాహిని
ఎట్టకేలకు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఉదయం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీల సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. షర్మిల చేరికతో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు, పలువురు నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో షర్మిల చేరికతో గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలకు తెరబడింది.కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్‌లో వైఎస్సార్టీపీని విలీనం చేశామని షర్మిల అన్నారు. కాంగ్రెపార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నిబద్ధతో పనిచేస్తానని స్పష్టం చేశారు.
కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప నేత అని అన్నారు. ఆయన ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశ లూ శ్రమించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద సెక్యులర్ పార్టీ అని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ, అందరినీ కలుపుతూ పని చేస్తుందన్నారు. ఒక క్రిస్టియన్‌గా మణిపూర్‌లో చర్చిల కూల్చివేత

- మిగతా 2లో పేజిలో

## అధికారం కోల్పోవడంతో

# ఉక్కిరిబిక్కిరి

- తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నిందలు
- దళితముఖ్యమంత్రి, 3 ఎకరాల హామీలు ఏమయ్యాయి
- పదేళ్లపాటు తెలంగాణను అప్పులకుప్ప చేశారు
- అధికారంలోకి రాగానే రెండు హామీల అమలు
- ఉచిత బస్సుతో మహిళల్లో ఆనందం
- కాళేశ్వరంపై న్యాయవిచారణకు ఆదేశించాం

- బిఆర్ఎస్ నేతలే డబుల్ 420లు
- మీడియా సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క





హైదరాబాద్,జనవరి4 జనవాహిని
అధికారం కోల్పోవడంతో జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేసే పనిలో పడ్డారని మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్కలు మండిపడ్డారు. ప్రజల తీర్పును గౌరవించలేని సంస్కారం వారిదని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ 420 అంటూ విడుదల చేసిన బుక్‌లెట్‌పై శ్రీధర్ బాబు మండిపడ్డారు. గతంలో ఇచ్చిన అనేక హామీలను అమలు చేయలేని బిఆర్ఎస్ నేతలే డబుల్ 420ల ని ఎదురుదాడి చేశారు. దళితముఖ్యమంత్రి, దళితులకు 3 ఎకరాల భూమి, డబ్లు ఇళ్లు వంటివన్నీ వారి వైఫల్యాలకు నిదర్శనమని అన్నారు. తాము అధికారంలోకి రాగానే మహిళలరు ఉచితబస్సు సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పథకంలో పదిలక్షలకు పెంచామని అన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి శ్రీదర్ బాబు అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు వాగ్దానాలు అమలు చేశామని చెప్పారు. ప్రజా రవాణా మెరుగుపరిచామని తెలిపారు ఇప్పటి వరకు 6.5 కోట్ల జీరో టికెట్స్ ఇచ్చామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్య శ్రీని రూ. 10 లక్షలకు పెంచామని తెలిపారు.

- మిగతా 2లో పేజిలో



## ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్ పర్యటన

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ

-రాష్ట్ర సమస్యలపై ప్రస్తావన

న్యూఢిల్లీ,జనవరి4
ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్టానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. అంతకు ముందు కేంద్ర పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి హర్దీప్ సింగ్

## నాడు కారు..సారు..పదహారు

ఇప్పుడేమో తెలంగాణ సెంటిమెంట్

బిఆర్ఎస్‌ను ఆదరిస్తే ప్రజలకు వచ్చే లాభం

రెండు జాతీయ పార్టీలను కాదని ఓటేస్తారా?




హైదరాబాద్,జనవరి4జనవాహిని
గత పార్లమెంట్ ఎన్నికల్లో 9మందిని గెలిపిం చారు. సారు..కారు..పదహారు అన్న నినాదంతో ముందుకు వెళ్లగా 9మం దిని గెలిపించారు. బిజెపికి నలుగురిని, కాంగ్రెస్‌కు ముగ్గురిని, ఎంఐఎంకు ఒక్కరిని గెలిపించారు. 9మందితో గులాబీ బాస్ ఏం సాధించారు. మొక్కుబడిగా వినతిపత్రాలు ఇచ్చి మిన్నకున్నారు. కేంద్రాన్ని నిలదీసి ఒక్కటంటే ఒక్క పని చేయించలేదు. లోపాయకారి ములాఖా త్‌లు తప్ప ఒరిగిందేమీ లేదు. అలాంటి వారు మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి ఏం సాధిస్తారు. ప్రజలు వీరిని గెలిపించి..ఓటును దుర్వినియోగం చేసుకోవడం తప్ప చేసేదేమీ లేదు. తెలంగాణ బలం.. తెలంగాణ గళం.. తెలంగాణదళం పార్లమెంట్‌లో ఉండాలని అంటున్న కెటిఆర్.. గతాన్ని నెమరేసుకుంటే మంచిది. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీలేకుండా కొట్లాడాలంటే..తెలంగాణ ప్రయోజనాల కోసం పేగులు తెగేదాక అవసర మైతే నిలబడాలి.. కలబడాలంటే బీఆర్ఎస్‌కి మాత్రమే అని కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదం. అంతగా బలం ఉండి చేసిందేమీ లేదు. సొంత పనులు చేసుకోవడం, అధికార దర్పం వెలగబెట్టడం తప్ప మరోటి ఉండదు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కెసిఆర్ సిఎంగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. నిజానికి ప్రజల సంగతి పక్కన పెడితే కెటిఆర్ , ఆయన కుటుంబ సభ్యులు

- మిగతా 2లో పేజిలో



## చర్చలు సఫలం

నేటినుంచి యధావిధిగా బస్సులు

సమస్యల పరిష్కారానికి కమిటీ వేస్తాం

ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్,జనవరి4: జనవాహిని
అద్దె బస్సు ఓనర్లతో చర్చలు సఫలం అయ్యాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జ నార్ తెలిపారు. గురువారం బస్ భవన్‌లో అద్దె బస్సు ఓనర్లతో ముగిసిన సమావేశం అనంతరం ఆయన వివరాలను వెల్లడించారు. ఆర్టీసీ అద్దె బస్సు ఓనర్లతో సమావేశంలో పలు అంశాలు చర్చించామని పేర్కొన్నారు. వారు కొన్ని సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చారు. వారంరోజుల్లో సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇందుకు గాను సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీ వేస్తామని తెలిపారు. రేపటి నుంచి ఎలాంటి సమ్మె ఉండదని, యధావిధిగా అ÷-దదె బస్సులు నడుస్తాయని స్పష్టం చేశారు. సంక్రాంతికి కూడా ఫ్రీబస్ సర్వీస్ ఉంటుందని అలాగే

- మిగతా 2లో పేజిలో

# అధికారం కోల్పోవడంతో ఉక్కిరిబిక్కిరి

(మొదటి పేజీ తరువాయి)



కాంగ్రెస్ పై బీఆర్ఎస్ నేతల ఆరోపణలు సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 30 రోజులు కాలేదని అప్పుడే తమపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. తమ మ్యానిఫెస్టో పై విషపూరితమైన ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూరించే పనిలో ఉన్నామని తెలిపారు. నియంతృత్వ ధోరణిలో బీఆర్ఎస్ నేతలుఉన్నారని అన్నారు. ఓటమి తర్వాత కూడా బీఆర్ఎస్ నేతల్లో మార్పు రాలేదని అన్నారు. ప్రజలపై ప్రేమ ఉంటే విలువైన సలహాలు ఇవ్వండని సూచించారు. బీఆర్ఎస్ రిలీజ్ చేసిన బుక్ ను ఖండిస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రాన్ని 3 వేల 500 రోజులు బీఆర్ఎస్ పార్టీ పాలించిందని, ఆరున్నర లక్షలకోట్ల అప్పులు పెట్టిందన్నారు. కాళేశ్వరంపై విచారణకు ఆదేశించామని అన్నారు.దళిత ముఖ్యమంత్రి, ఉచిత నిర్భంద విద్య, డబుల్ బెడ్ రూం, కేజీ టూ పీజీ, విభజన చట్టం హామీలు ఇలా చెప్పుకుంటు పోతే ఎన్నో అవన్ని ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. తెలంగాణను రూ. 6 నుంచి 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని శ్రీధర్ బాబు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని ఆ విషయం వారికి కూడా తెలుసని అన్నారు. బీఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో పోటి చేసేందుకు అభ్యర్థులు లేరని ఎద్దేవా చేశారు. ఇది గమనించి భయం పట్టుకుందని, గందరగోళంలో పడి ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ను ప్రజలు చెత్తబుట్టలో వేశారని శ్రీధర్ బాబు అన్నారు. బీఆర్ఎస్ తన పరువు తానే తీసుకుందని ప్రజలిచ్చిన ప్రతిపక్ష పాత్రకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేకూర్చడం లేదని వెంటనే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు కొంత మంది ఆటో సోదరులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అన్ని ఆలోచనలు చేసే తమ మ్యానిఫేస్టోను రూపొందించామని శ్రీధర్ బాబు అన్నారు. మహిళలకు ఉచితబస్సును జీరి÷–ణించుకోవడం లేదని..వారు దీనిని వద్దంటున్నారా చెప్పాలన్నారు. 'మాది గడిల పాలన కాదు.. గల్లీ బిడ్డల పాలన. మా ప్రభుత్వానికి ప్రజల మద్దతు చూసి బీఆర్ఎస్ నేతలు భయపడి మాపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ ఫ్యూడల్ పార్టీ అని.. అధికారం లేకుండా బీఆర్ఎస్ నాయకులు బతకలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏకకాలంలో రుణమాఫీ అన్నారని ఏమైందని ప్రశ్నించారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోపిడీ దొంగలు దోచుకున్నారని, బీఆర్ఎస్ పార్టీ 420 అనే ప్రజలు ఓడగొట్టారన్నారు. ప్రజాస్వామికంగా తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే కూల్చేస్తాం, పేలుస్తాం అంటున్నారని మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో వాళ్లని బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టి వాళ్లతో నిరసనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉచిత బస్సు ఆలోచన రాగానే ఆటో డ్రైవర్లతో మొదటగా మాట్లాడిన తర్వాతనే మేనిఫెస్టోలో పెట్టినట్లు చెప్పారు. బీఆర్ఎస్‌నే 420 పార్టీ అని.. ఆ పార్టీ దొచుకున్న దంతా బయటకి వస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బడ్జెట్ బారెడు. ఖర్చు చారెడు అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ స్వేదపత్రం ఎక్కడిదని.. ఎవడు కష్టపడ్డారని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ కాదు. భ్రమల తెలంగాణ చేశారన్నారు. బంగారు తెలంగాణ పేరు చెప్పి అప్పుల తెలంగాణగా మార్చారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని దోచుకుంది బీఆర్ఎస్ నాయకులు. భారం మోయాల్సింది తెలంగాణ ప్రజలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు అప్పు చేస్తే తెలంగాణ ఎందుకు సిగ్గు పడాలని మంత్రి సీతక్క నిలదీశారు.

# కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల

(మొదటి పేజీ తరువాయి)



తనను తీవ్రంగా బాధించిందన్నారు. సెక్యులర్ పార్టీ అధికారంలో లేకపోతే ఏం జరుగు తుందనడానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీపై నమ్మకాన్ని తనతో పాటు ప్రజలందరిలో పెంచిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశంతో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించి పోటీ చేయలేదని వెల్లడించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది తన తండ్రి వైఎస్సార్ ఆశయమని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. గతరాత్రి భర్త అనిల్‌తో కలిసి షర్మిల ఢిల్లీ చేరుకున్నారు. గురువారం ఉదయం షర్మిలతో పాటు ఏపీ కాంగ్రెస్ నేతలు, షర్మిల అనుచరులు ఏఐసీసీ కార్యాలయానికి వచ్చారు. ఇదిలావుంటే కాంగ్రెస్‌లో చేరిన షర్మిలకు ఆంధ్ర పీసీసీ పగ్గాలు అప్పగించేందుకే రాహుల్ మొగ్గు చూపుతున్నారు. ఇటీవల ఢిల్లీలో రాష్ట్ర నేతలతో జరిగిన సమావేశంలో.. ఆయన, మల్లికార్జున ఖర్గే ప్రత్యేకంగా షర్మిల ప్రస్తావన తీసుకొచ్చారు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు మాజీ ఎంపీలు తప్ప ఆమె రాకను అందరూ స్వాగతించారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తన అభిప్రాయాన్ని వెల్లడిస్తుండగా.. రాహుల్ జోక్యం చేసుకుని.. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనం కోసం కాంగ్రెస్ పార్టీలో పని చేస్తానని వైఎస్ షర్మిల తెలిపారు. తనకు ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో పని చేస్తానని ఈ సందర్భంగా షర్మిల స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉంది. దేశంలో అతి పెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్. అన్ని వర్గాలను ఏకం చేసిన ఘనత హస్తం పార్టీది. వైఎస్సార్టీపీని కాంగ్రెస్ లో విలీనం చేసినందుకు సంతోషంగా ఉంది. వైఎస్ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు. నేను వైఎస్ అడుగుజాడల్లో నడుస్తాను.' అని షర్మిల పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి కాంగ్రెస్ లో వైఎస్సార్టీపీ ఓ భాగమని, కార్యకర్తలు, నేతలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ లక్ష్యాల మేరకు పని చేస్తారని చెప్పారు. 'మణిపూర్ లో హింస చాలా బాధ కలిగించింది. ఈ పరిస్థితులు మారాలంటే దేశంలో సెక్యులర్ పార్టీ అధికారంలోకి రావాలి. వైఎస్ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసమే కష్టపడి పని చేశారు. మా నాన్న అడుగుజాడల్లోనే నేనూ నడుస్తాను. కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదనే తెలంగాణ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాం. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది మా నాన్న కల. అది నెరవేర్చడానికి మనస్ఫూర్తిగా పనిచేస్తాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అధిష్టానం ఆదేశిస్తే ఏపీలోనే కాదు అండమాన్ లో పని చేయడానికైనా సిద్ధం.' అంటూ షర్మిల వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిన నేపథ్యంలో ఆమెకు అప్పగించే బాధ్యతలపై ఆసక్తి నెలకొంది. ఏఐసీసీలో పదవి ఇస్తారా. లేదా ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగిస్తారా.? అనేది తెలియాల్సి ఉంది. అయితే, షర్మిలకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ పగ్గాలు అప్పగించేందుకు రాహుల్ మొగ్గు చూపుతున్నారని సమాచారం. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. దీంతో ఆమెకు ఏపీ పగ్గాలు అప్పగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ, అదే జరిగితే ఏపీలో అన్నాచెల్లెళ్ల మధ్య రాజకీయం మరింత ఆసక్తిగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అప్పట్లో, వైసీపీ తరఫున ఆమె పాదయాత్ర చేసి తన అన్న జగన్ కు అండగా నిలిచారు. అనంతరం తెలంగాణలో పార్టీని స్థాపించి ఇప్పుడు కాంగ్రెస్ లో విలీనం చేశారు.


# చర్చలు సఫలం

(మొదటి పేజీ తరువాయి)

సంక్రాంతికి స్పెషల్ బస్సులను కూడా నడుపుతామని సజ్జనార్ పేర్కొన్నారు. కాగా, అంతకుముందు అ÷–దదె బస్సు ఓనర్ల సంఘం నేతలు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రేపటి నుంచి బస్సులు నడుపమని స్పష్టం చేశారు. నేటి నుంచి యాథావిధిగా అద్దె బస్సులు నడుస్తాయని, సంక్రాంతికి కూడా ఉచిత బస్సు సర్వీసులు ఉంటాయని.. స్పెషల్ బస్సులు నడుపుతామని సజ్జనార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 'మహాలక్ష్మి' పథకం కింద ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో, ప్లలె వెలుగు బస్సుల్లో డిసెంబర్ 9 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బస్సుల్లో రద్దీ పెరిగింది. ప్రయాణికుల సంఖ్య రెండింతలు అయ్యింది. ముఖ్యంగా ఎక్స్ ప్రెస్ బస్సులు, గ్రామాలకు వెళ్లే చివరి బస్సుల్లో రద్దీ మరీ ఎక్కువగా ఉంటోంది. కొన్ని ప్రాంతాల్లో బస్సుల కిటీకీల్లోంచి సైతం మహిళా ప్రయాణికులు ఎక్కుతున్నారు. ఫుట్ బోర్డుల వద్ద సైతం వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో అద్దె బస్సుల యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. బస్సులు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయంటూ వాపోయారు. కేఎంపీఎల్ కూడా రావడం లేదని, అందుకే సమ్మెకు వెళ్తున్నట్లు ప్రకటించారు. బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులు వెళ్లడంతో టైర్లు వేడెక్కి పేలే అవకాశం ఉంది. కమాన్ కట్టలపై అధిక లోడు పడి విరిగే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్ఎంకు నోటీసులిచ్చారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం సమర్పించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అయితే, గురువారం సంస్థ ఎండీ సజ్జనార్ వారిని పిలిపించి సమస్యలపై చర్చించారు. సమస్యలు పరిష్కరిస్తామన్న సజ్జనార్ హామీతో వారు సమ్మెకు వెళ్లాలన్న నిర్ణయాన్ని విరమించుకున్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 2,700 అద్దె బస్సులు నడుస్తున్నాయి. మరోవైపు, సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి 4,484 ప్రత్యేక బస్సులను నడిపేలా టీఎస్ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ నెల 6 నుంచి 15వ తేదీ వరకూ హైదరాబాద్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. 626 బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్లకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. భాగ్యనగరం నుంచి ఏపీకి రద్దీ దృష్ట్యా 1,450 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు.

## మన్మోహన్ టు జయా బచ్చన్..

### ఈ ఏడాది 68 మంది రాజ్యసభ సభ్యుల రిటైర్మెంట్!



న్యూఢిల్లీ: తొమ్మిది మంది కేంద్ర మంత్రులతో సహా అరవై ఎనిమిది మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఈ ఏడాదితో ముగియనుంది. పార్లమెంట్‌లో ఎగువసభ/ పెద్దలసభగా పిలుచుకునే రాజ్యసభలో ఈ ఏడాది పదవీకాలం పూర్తి చేసుకుంటున్నవాళ్లలో..మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, జయా బచ్చన్ కూడా ఉన్నారు. ఖాళీ అవుతున్న ఈ 68 స్థానాల్లో ఢిల్లీలోని మూడు స్థానాలకు ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ అయ్యింది.ఆప్ నుంచి పెద్దల సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంజయ్ సింగ్, నారాయణ్ దాస్ గుప్తా, సుశీల్‌కుమార్ గుప్తాలు జనవరి 27న తమ పదవీకాలం పూర్తవనుంది. ఇక సిక్కింలోని ఏకైక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు త్వరలో జరగనుంది. ఎస్‌డీఎఫ్ నేత హిషే లచుంగ్పా ఫిబ్రవరి 23న పదవీ విరమణ చేయనున్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్, ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవీయా, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సహా 57 మంది నేతల పదవీకాలం ఏప్రిల్‌లో పూర్తవుతుంది.

# కాళేశ్వరంలో బిజెపి వాటా నిరూపించాలి

హైదరాబాద్,జనవరి4కాళేశ్వరంలో బీజేపీకి వాటా ఉందని చేసిన ఆరోపణలపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్‌కు దమ్ముంటే నిరూపించాలన్నారు. లంకెబిందెలు కోసమే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారా? అని ప్రశ్నించారు. కాళేశ్వం అవినీతి విషయంలో కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం రక్షిస్తోందని ఆరోపించారు. కేసీఆర్‌కు తాను కాదు.. కాంగ్రెస్ పార్టీనే బినామీ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బిచాణా ఎత్తివేస్తదని.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే అని అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు కోరటం లేదని ప్రశ్నించారు. నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తే.. కాంగ్రెస్ నేతలు అహంకారంతో తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. అప్లికేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం టైమ్ పాస్ చేస్తోందని విమర్శించారు. అభయహస్తం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న దరఖాస్తుల్లో ఏదో మతలబు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దరఖాస్తులతో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదనే విషయం తెలుసు.. అయినా రేషన్ కార్డు అడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమకారులు ఎఫ్ఐఆర్ కాపీలు పెట్టాలా?.. ఉద్యమకారులు అరెస్టై జైలుకు వెళ్లిన వివరాలన్నీ ప్రభుత్వం దగ్గరనే ఉన్నాయి.. మళ్లీ ఎఫ్ఐఆర్ కాపీలు అడగడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. ఎలాంటి దరఖాస్తులు లేకుండా అర్హులైన లబ్దిదారులందరికీ పథకాలు అమలు చేయాలని కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ఏ విధంగా ఆదాయం సంపాదించారో ప్రతీ తెలంగాణ బిడ్డకు తెలుసన్నారు. ముఖ్యమంత్రి ప్రస్థానం ఎలా మెదలైందో.. తన ప్రస్థానం ఎలా మెదలైందో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. సీఎం ఆదాయం ఎంతో.. తన ఆదాయం ఎంతో విచారణకు సిద్ధమని సవాల్ విసిరారు. కాళేశ్వరంపై పూర్తి వివరాలు ఎంపీ హోదాలో సీబీఐకు ఇస్తానన్న రేవంత్..సీఎంగా ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. తెలంగాణకు సీబీఐ రాకుండా కేసీఆర్ చట్టం చేశారని... లేకుంటే కేంద్రమే సీబీఐ విచారణ జరిపేదని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లోనే ఫార్మా సిటీపై యూ టర్న్ ఎందుకు తీసుకున్నారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు

# నాడు కారు..సారు..పదహారు

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం బాధపడుతూనే ఉంటారు. తెలంగాణ అన్న పదం తీసేసి భారత రాష్ట్ర సమితి అన్న పేరును పెట్టుకున్నప్పుడే వారికి పేగుబంధం తెగింది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు అడగాలనుకున్న కాన్సెప్ట్‌కు.. పార్టీ పేరుకు మ్యాచ్ కావడం లేదు. అసలు ఇలా అడగాల్సి వస్తుందని ఊహించి ఉంటే.. పార్టీ పేరు మార్చి ఉండేవారు కాదేమో..! అందుకే ఇప్పుడు మళ్లీ పార్టీని టిఆర్ఎస్‌గా మార్చాలన్న డిమాండ్ కొందరు గులాబీనేతల్లో వ్యక్తం అవుతోంది. సెంటిమెంట్లను బలంగా నమ్మే గులాబీ నేతలు దీనిపై కసరత్తు చేస్తారా అన్నది చూడాలి. భారత రాష్ట్ర సమితికి ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు డూ ఆర్ డై అనే పరిస్థితిని తీసుకు వచ్చాయి. ఓసారి ఓడిపోయిన వెంటనే ఎన్నికలు ఎదుర్కోవడం ఏ పార్టీకి అయినా కష్టమే. ఇప్పటికే పరాజయం ఎదురైనందున ఇప్పుడిప్పుడే కోలుకోవడం కష్టం. బీఆర్ఎస్ లాంటి ప్రాంతీయ పార్టీకి దాదాపుగా ఇది అసాధ్యం అని చెప్పాల్సిందే. అలాంటి పరిస్థితిని ఎదుర్కొని పార్టీని మళ్లీ విజయతీరాలకు చేర్చడానికి ఇప్పుడు కేసీఆర్, కేటీఆర్ సిద్ధమయ్యారు. అయితే ప్రజల్లో పూర్తిగా ప్రజాదరణ కోల్పోయాక మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబితే ప్రజలు నమ్మరు. లోక్‌సభ ఎన్నికల్లో వారి ముందున్న అసలు సవాల్.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలో ప్రజలకు చెప్పడం. అసెంబ్లీకే వద్దనుకున్న ప్రజలు పార్లమెంట్‌కు బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేస్తారన్న సందేహం సహజంగానే వస్తోంది. ఎందుకంటే పార్లమెంట్‌కు ఎన్నికయి వీరు ఒరగబెట్టేదేమీ లేదు.అందుకే మళ్లీ సెంటిమెంట్ పాచికను ముందుకు తెస్తున్నారు. చివరికి తెలంగాణ బలం, తెలంగాణ గళం , తెలంగాణ దళం బీఆర్ఎస్ కాబట్టి
ఓటేయాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాయిస్ బలంగా వినిపించాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలని ప్రజలకు చెప్పాలనుకుంటున్నాట్లు యువరాజు ప్రకటించారు. తెలంగాణలో 2014లో జమిలీ ఎన్నికలు జరిగాయి. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకే సారి జరిగాయి. 2018లో కేసీఆర్ ఆరు నెలలు ముందస్తుగా ఎన్నికలకు వెళ్లారు. అప్పుడు ఆయన ఆలోచన వేరే విధంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జమిలీగా జరిగితే జాతీయ అంశాల ప్రాతిపదికగా ఓటింగ్ జరుగుతుందని అదే జరిగితే తనకు నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో ఆయన ముందస్తుకు వెళ్లారు. అసెంబ్లీలో మంచి ఫలితం సాధించారు. రెండోసారి గెలిచిన ఊపులో పార్లమెంట్ ఎన్నికల్లోనూ స్వీప్ చేయవచ్చని అనుకున్నారు. సారు కారు పదహారు నినాదంతో ఎన్నికలకు వెళ్లారు. కానీ ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ఓటు వేసేందుకు ఆసక్తి చూపించలేదు. నాలుగు సీట్లు బీజేపీకి, మూడు సీట్లు కాంగ్రెస్ కు ఇచ్చారు. ఒక సీటు మజ్లిస్ ఖాతాలో ఎలాగూ పడుతుంది. అంటే.. బీఆర్ఎస్ నెంబర్ 9 దగ్గరే ఆగిపోయింది. ఇప్పుడు మరోసారి లోక్ సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధమైంది.
కానీ ఈసారి అధికారంలో లేదు. పరాజయాన్ని ఎదుర్కొని ప్రతిపక్ష పార్టీగా ఎన్నికలకు వెళ్తుంది. ఓ వైపు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు దూకుడుగా వెళ్తున్న కాంగ్రెస్ , మోదీ మానియా ఇంకా ఉందని హడావుడి చేస్తున్న బీజేపీలను తట్టుకోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా అంగీకరిస్తున్నారు గనకనే.. తెలంగాణ సెంటిమెంట్ ను నమ్ముకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు లేకపోతే తెలంగాణకు డిల్లీలో వాయిస్ ఉండదని నమ్మించే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మరు. ఎందుకంటే గతంలో వాయిస్ ఇచ్చినా ఒరిగిందేమీ లేదని ప్రజలకు తెలుసు. బీఆర్ఎస్ అని జాతీయ పార్టీగా మార్చినందున... తెలంగాణ కోసమే కొట్లాడుతామని తమను గెలిపించాలని కోరితే ప్రజలు నమ్ముతారా అన్నది కూడా ముఖ్యమే. ఎందుకంటే కాంగ్రెస్ ఎంపిలను గెలిపిస్తే కనీసం ఇక్కడ ప్రభుత్వం ఉన్నందన ఉపయోగం ఉంటుంది. బిజెపి ఎంపిలను గెలిపిస్తే కనీసం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా అయినా ప్రయోజనం చేకూరుతుంది. ఈ రెండు పార్టీలను కాదని బిఆర్ఎస్‌ను గెలిపించడానికి ఉన్న ప్రాతిపదిక ఏదీ లేదనే చెప్పాలి. బిఆర్ఎస్‌తో పలు రాష్ట్రాల్లో కాలుమోపిన వారు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడుతారంటే నమ్మశక్యంగా లేదు.

## ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పూరీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.. విభజన అంశాలు, నిధుల రాకపై చర్చించారు. అ తర్వాత కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తోనూ రేవంత్ భేటీ అయ్యారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని వినతిపత్రం అందించారు.సీఎం రేవంత్ తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జాయింట్ డైరెక్టర్ ఆమ్రపాలి ఉన్నారు. అలాగే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి గురువారం ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. ఉదయం 11 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. రాహుల్ గాంధీ చేపటనున్న భారత్ న్యాయ యాత్ర పై లోక్ సభ ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలన్నదాని పై చర్చించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు, హాజరయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో పొత్తులు, పై ఎత్తుల విషయం, తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటడ్ పోస్టుల విషయంపై చర్చించినట్లు తెలుస్తోంది.

## వ్యతిరేక పార్టీలో ఎవరు చేరినా విపక్షమే

చిత్తూరు,జనవరి4 కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఉన్నా.. జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా తాము ప్రతిపక్షంగానే చూస్తామని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. జూజఎఎ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినంత మాత్రాన రాజకీయాల్లో తమ కాళ్లు తామే నరుక్కుంటామా? అని ప్రశ్నించారు. ఆమె కాంగ్రెస్‌లో చేరడంతోనే తమకు వ్యతిరేక పార్టీలో ఉన్నటుగానే గుర్తిస్తామని అన్నారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఏపీ మంత్రి పెద్దిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేసే నైజం సోనియాగాంధీది, చంద్రబాబుదన్నారు. అందుకే ఆనాడు ఇద్దరూ కలిసి జగన్‌ను జైలుకు పంపించారు. కుటుంబాల్ని కాదు మనుషులను చీల్చి రాజకీయాలు చేసిన ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. రాజకీయాల్లో ఎన్నో మార్పులు చేర్పులు జరుగుతూ ఉంటాయి. పద్ధతి ప్రకారం రాజకీయాలు నడిపిన వ్యక్తులం. ఆ పద్ధతి ప్రకారమే జగన్‌తోనే ఉంటాం. మంచి జరిగినా.. చెడు జరిగినా జగన్ వెంట ఉంటాం. జగనే మా నాయకుడు ఆయనతోనే కలిసి పని చేస్తాం. తిరిగి జగన్ సీఎం అధికారంలోకి వచ్చేందుకు తామంతా కృషి చేస్తాం అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని పెద్ది రెడ్డి అన్నారు. రెచ్చగొట్టే విధంగా ఆయన మాట్లాడడం మంచిది కాదన్నారు. ఒక జడ్పీటీసీగా ఓడిపోయిన ఆయన్ని ఎమ్మెల్యేగా ఎలా చేశామన్నది గుర్తించాలని పెద్దిరెడ్డి అన్నారు.

# దేశంలో విస్తరిస్తున్న కరోనా కొత్త కేసులు



న్యూఢిల్లీ,జనవరి4: దేశంలో కరోనా వైరస్ కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఈ తరహా కేసులు 12 రాష్ట్రాలకు పాకాయి. జనవరి 3వ తేదీ వరకూ దేశంలో జేఎన్.1 కేసులు 541కి పెరిగాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు గురువారం వెల్లడించాయి. మరోవైపు దేశంలో కరోనా వైరస్ కేసులు కూడా భారీగానే పెరుగుతున్నాయి. గత 24 గంటల వ్యవధిలో 760 కొత్త కేసులు బయటపడినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తాజా కేసులతో కలిపి దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,423కి చేరింది. ఇక నిన్న ఒక్కరోజే 775 మంది వైరస్ నుంచి కోలుకున్నారు. దీంతో ఇప్పటి వరకూ కోలుకున్న వారి సంఖ్య 4.44 కోట్లకు చేరింది. నిన్న ఒక్కరోజే రెండు మరణాలు నమోదయ్యారు. కేరళలో ఒకరు, కర్ణాటకలో ఒకరు మహమ్మారి కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో దేశవ్యాప్తంగా కొవిడ్ మరణాల సంఖ్య 5,33,373కి ఎగబాకింది.

# కొత్త కొండ లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ గారి ప్రెస్ మీట్

(జనవాహిణి ప్రతినిధి టీ. రాజేందర్)

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల కూడా పూర్తి కాలేదు. చీటర్స్ ఎలా అవుతాము?

అసహనానికి గురైన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నీ 420 ఛీటర్స్ అని బుక్లెట్ విడుదల చేసింది.

పదేళ్లు తెలంగాణ ను పాలించిన బిఆర్ఎస్ గల్లా ఖాళీ చేసి, రాష్ట్ర ఖజానా ఖాళీ చేశారని కాంగ్రెస్ పార్టీ నిజాలు బయట పెడితే జీర్ణించుకోలేక పోతున్నారు.

ప్రజల్ని మోసం చేసి, దోపిడీ దొంగల్లాగా దోచుకున్న బీఆర్ఏస్ పైన డేకాయిట్ సెక్షన్ 390 పెట్టాలి.

బీఆర్ఏస్ హయాం లో అన్యాయం పై ప్రశ్నిస్తే అరెస్ట్ లు చేసి, కేసులు పెట్టారు.ఇచ్చిన హామీల్లో ప్రధాన హామీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ పథకం ప్రారంభించాము.ప్రజాపాలన పేరుతో 6 గ్యారెంటీ ల పై దరఖాస్తులు స్వీకరిస్తున్నాము. అద్దె బస్సులు నడువవు అని, అద్దె బస్సుల యాజమాన్యాల సంఘం ఎక్కడా ప్రకటన ఇవ్వలేదు. అద్దె బస్సుల యాజమాన్యాల సంఘం నన్ను, ఆర్టీసి ఎండి నీ కలిసింది. దానిపై కమిటీ వేశాము.





10 రోజుల్లో ప్రభుత్వం వారి సమస్య లు వింటుంది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విషయం లో ఆటో కార్మికులకు ఏమైనా సమస్యలు తలెత్తితే వారి సమస్యలు పరిష్కరిస్తానని దేవాలయం లో హామీ ఇస్తున్నాను.





# వికారాబాద్ కలెక్టరేట్ లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 4 (జనవాహిని న్యూస్ ): మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 215 వ జన్మదిన వేడుకలను కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల లిపి కనుక్కోవడం అనేది చాలా గొప్ప విషయమని దీని ద్వారా చాలా మంది దివ్యాంగులు ఈ లిపిని ఉపయోగించుకొని ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగారన్నారు. ఆందుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీకి ఆయన చేసిన కృషిని గుర్తుంచుకొని ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అంధుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందే విధంగా కృషి చేస్తామని, దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కూడా కృషి చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు.లూయిస్ బ్రెయిలీ ఒక గొప్ప మానవతావాది అని ప్రపంచవ్యాప్తంగా అంధులు సైతం తను కనుగొన్న లిపి ద్వారానే తాము కూడా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఏకైక లక్ష్యంతో పనిచేయడానికి కారణం లూయిస్ బ్రెయిలీ తాను అనుకున్న లిపి ఆధారంగానే ఆయన పేరు మీదగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చిందన్నారు. అంధులుకు ఈ లిపి ద్వారానే విద్య ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతుందని ప్రపంచవ్యాప్తంగా 30 కోట్ల మంది అంధుల కోసం ఈ లిపిని కనిపెట్టి వారి జీవితాల్లో అక్షరజ్ఞానం కలిగించిన మహనీయుడు లూయి బ్రెయిలీ ఫ్రాన్స్ దేశంలో 1809 జనవరి 4న ప్యారిస్








కు 20 మైళ్ల దూరంలో జన్మించడం జరిగిందని తన తండ్రి పని చేసే చోటుకి వెళ్లి అక్కడున్న పరికరాలతో ఆటలు ఆడుకుంటుండగా సన్నని చువ్వ ఒకటి వచ్చి కంటిలో గుచ్చుకుంది. దాన్ని పసిగట్టిన తండ్రి స్థానిక ఆస్పత్రికి తీసు కెళ్లాడు.కటిక బీదరికం మరియు దారిద్ర్యం వల్ల మంచి వైద్యం తల్లిదం డ్రులు అందించలేకపోవడం వల్ల ఒక కంటి చూపును కోల్పోయిన తాను తర్వాత కొంత కాలానికి రెండవ కంటికి ఇన్ఫెక్షన్ సోకి రెండవ కన్ను కూడా పూర్తిగా పాడైపోయిం లూయీస్ తండ్రి తన కుమారుని కళ్లు లేకపోయినా నరే చదువుకోవాలని భావించి ఒక పెద్ద చెక్కపై మేకుల్ని అక్షరాల రూపంలో బిగించి లూయిస్ వేలుతో స్పర్శ ద్వారా తాకమనేవాడు. లూయిస్ బ్రెయిలీ అందుల శ్రేయస్సు కోసం చాలా కృషి చేయడం జరిగిందని తాను చేసిన కృషి ఫలితంగానే ఆరు చుక్కల లిపిని కనుగొనడం జరిగిందని వివరించడం జరిగింది. అదేవిధంగా 1821లో చార్లెస్ బార్బేరియన్ అనే సైనికాధికారి శత్రువులకు అర్థం కాకుండా సందే శాలను సైనికులకు పంపడం కోసం 12 చుక్కల రహస్య కోడ్ భాషను ఉపయోగిస్తుండేవాడు. లూయీస్, చార్లెస్ బార్బేరియన్ దగ్గర చేరి 12 చుక్కల రహస్య కోడ్ భాషపై నిరంతరం పరి శోధించి చివరకు 1832లో 6 చుక్కల లిపిని కనుకున్న గొప్ప మహనీయుడని కీర్తించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ , జయరాం నాయక్, వెంకటేశ్వరమ్మ , కాంత రావు, సీనియర్ అసిస్టెంట్ జహీరుద్దీన్, రాములు, ఎఫ్ ఆర్ ఓ వెంకటేష్ మరియు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# టీ ఎస్ ఆర్టీసి వనభోజనమహోత్సవాలు

( జనవాహిని హుస్నాబాద్ టౌన్ రిపోర్టర్ తిప్పారపు రాజేందర్ ) ఈరోజు గౌరవ టి ఎస్ ఆర్టిసి ఎం డి గారు శ్రీ సజ్జనార్ సార్ గారి ఆదేశాల మేరకు హుస్నాబాద్ డిపోలో డిపో మేనేజర్ శ్రీ సి హెచ్ డి వెంకటేశ్వర్లు సార్ గారి ఆధ్వర్యంలో వనభోజనాలు కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది.

ఆర్టీసీ ఉద్యోగులు ఎప్పుడూ వారి విధి నిర్వహణలో భాగంగా తీరిక లేకుండా కష్టపడుతున్నారు అనే ఉద్దేశ్యం తో వారికి కొంత ఉపశమనం కలిగించాలని ఆలోచనలతో రెండు విడతలుగా ఈ వనభోజనాలు కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. మొదటి విడత లో బాగంగా డిపోలో ఉద్యోగులు అందరూ ఆట పాటలతో చాలా సరదాగా గడిపారు..మరియు అందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఉద్యోగులకు నవంబర్ మరియు డిసెంబర్ మాసం లో వారి విధి నిర్వహణలో మంచి ప్రతిభ కనబర్చిన వారికి బెస్ట్ ఇ పి కే,బెస్ట్ కే ఎం పి ఎల్ అవార్డ్ లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్



శ్రీ సిహెచ్ డి.వెంకటేశ్వర్లు గారు,సూపర్డెంట్ శ్రీ జి.శ్రీధర్ గారు, ట్రాఫిక్ సూపర్డెంట్ నర్సయ్య సార్ , శామ్యూల్ సార్ గారు,అకౌంట్స్ శ్రీ.లక్ష్మారెడ్డి గార్ల తో పాటుగా,ఉద్యోగులు, హైర్ బస్ ఓనర్స్ మరియు డ్రైవర్లు పాల్గొని ఉత్సహం తో ఆర్టీసీ వనభోజన మహోత్సవాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్ లో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 193 వ జయంతి వేడుకలు



కరీంనగర్:(జనవహిణి బ్యూరో. చిట్యాలబాబు)

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామ నివాసి టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్,ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఇంచార్జ్ దార మొండయ్య(మధు) మధులత దంపతులకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్ లో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో సావిత్రిభాయిపూలే 193 వ జయంతి వేడుక సందర్భంగా సాంఘిక సంక్షేమ గురుకుల ఉత్తమ పేరెంట్స్ రాష్ట్ర పురస్కార అవార్డు అందించి శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు.ఈ కార్యక్రమంలో టి జి పి ఏ వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరు యాదయ్య,వ్యవస్థాపకసభ్యులు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఊటుకూరు జాన్ కుమార్,రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుడిసె పవన్ కుమార్,రాష్ట్ర సహాయకార్యదర్శి ముంగి గోవిందరాజు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మొండితోక ఈదయ్య,రాష్ట్ర విజ్ఞం ఫండ్ కన్వీనర్ కన్నూరి శ్రీశైలం,రాష్ట్ర సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్ డి ఎస్ నందం,మహిళ కన్వీనర్ వరకల విజయకుమారి,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీడి వెంకటస్వామి,జిల్లా ప్రధానకార్యదర్శి దూడపాక శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు సంగుపట్ల మల్లేష్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సిలుముల సంజీవ్,జిల్లా ప్రధానకార్యదర్శి కె ఎల్ మూర్తి,రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రధానకార్యదర్శి కొండి సత్యం,ఉపాధ్యక్షులు ఆవునూరి అంజయ్య,కోటగిరి ఎల్లయ్య,జిల్లా సహాయ కార్యదర్శి నేరెళ్ల లక్ష్మణ్,జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంజాయిల గంగాధర్,జిల్లా ఉపాధ్యక్షులు టేకుమల్ల ఆనంద్,అజయ్,తదితర నాయకులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3ఏరియా లో సింగరేణి క్వార్టర్స్ కు నీటి సరఫరా లో అంతరాయం

పెద్దపల్లి రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్,)...రామగుండం-1 ఏరియా సి.హె.చ్.పీ వద్ద జరుగుతున్న పైపుల మరమ్మత్తుల దృష్ట్యా రెండు రోజులపాటు సెంటనరికాలనీకి రావలసిన నీటి సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఆర్జీ-3 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి.రవీందర్ తెలియజేశారు కావున ఈ విషయన్ని గమనించి సెంటనరీ కలని వాసులు ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలి అని సూచించారు.

## స్వీయ నియంత్రణ చర్యలు పాటించండి: హెల్త్ ఆఫీసర్





పెద్దపల్లి బీరామగిరిబీ (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

దేశం లో మళ్ళీ కరోనా కేసులు పెరుగుతున్నాయి కాబట్టి అందరు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ అన్నారు.

గురు వారము అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో కోవిడ్ పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ దేశంలో మళ్ళీ కరోనా కేసులు పెరుతున్నాయి, కాబట్టి అందరుకూడా స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని, చేతులను శుభ్రముగా కడుకోవడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, మాస్కు లు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ఎం కే. జనార్దన్, సీనియర్ పర్సనల్ అధికారి ఎల్.రవిచంద్ర లతో పాటు ఉద్యోగులు పాలుగొన్నారు.

## వెలుగోడు మండలంలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్.!

– వైసిపిని వీడి టిడిపిలో చేరిన గుంతకందాల గ్రామస్థులు.

వెలుగోడు. జనవరి 4. జనవాహిణి న్యూస్.మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారి సమక్షంలో టిడిపిలో చేరిన గుంతకందాల గ్రామస్థులు. 50 ఎస్టీ కుటుంబాలు, 20 మైనార్టీ కుటుంబాలు. వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు నాయక్, స్వామి నాయక్ (మాజీ సర్పంచ్), లక్ష్మణ్ నాయక్, మున్ని నాయక్ లతో పాటు 50 ఎస్టీ కుటుంబాలను మరియు మైనార్టీ నాయకులు చిన్న మౌలాలి, హుసేన్ సాహెబ్, నురుల్లా, చిన్న ముర్తుజా లతో పాటు 20 మైనార్టీ కుటుంబాలను కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.

# ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన

## త్వెల్లిలో కౌంటర్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 4 (జనవాహిని న్యూస్):ప్రజా పాలన గ్రామ సభలలో ఆరు గ్యారెంటీల కింద లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం అయన వికారాబాద్ మండలం, అత్వెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు హాజరై తనిఖీ చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులతో పాటు, ప్రజాపాలన బృందాలు నిర్వహిస్తున్న కౌంటర్లు, ఆయా పథకాల కింద వస్తున్న దరఖాస్తులను అయన పరిశీలించారు. అప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించడమే కాకుండా, కౌంటర్లు అన్నింటిని తిరిగి పరిశీలించారు. రిజిస్టర్ల నిర్వహణపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలనలో స్వీకరించిన అన్ని దరఖాస్తులను తప్పులు లేకుండా రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రూపొందించిన ఒకే ఒక దరఖాస్తుతో అన్ని గ్యారెంటీలకు



దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలకు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయా పథకాల కింద దరఖాస్తు చేసుకోని లబ్ది పొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సుభాషిని, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## వికారాబాద్ ఎస్ పి కోటిరెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 4 (జనవాహిని న్యూస్):జిల్లాలో రోడ్డు ఆక్సిడెంట్ కేసుల పైన ప్రత్యేక దృష్టి పెట్టి, జిల్లాలో రోడ్డు ఆక్సిడెంట్ కేసులు తగ్గించాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా తనిఖీల్లో భాగంగా ఎస్పీ ఈ రోజు డిస్ట్రిక్ట్ క్రైం రికార్డ్స్ బ్యూరో వింగ్ అధికారులతో సమావేశం అయ్యి డి సి ఆర్ బి వింగ్ కి సంబందించిన ఫైల్స్ ను, రికార్డ్స్ ను పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో డి సి ఆర్ బి ఒక ముఖ్యమైన విభాగం, డి సి ఆర్ బి నందు పని చేసి అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని నవీకరణ చేసుకోవాలి. పోలీస్ స్టేషన్ లలో క్రైం ను, దొంగతనలను, ఆత్మహత్యలను, రోడ్ ఆక్సిడెంట్ లను మొదలకు వాటిని నియంత్రించడానికి పోలీస్ అధికారులు తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలను తెలుపుతూ జిల్లాలో శాంతిభద్రతలను కాపాడుటలో ప్రముఖ పాత్ర వహించాలని, జిల్లాలో జరుగుతున్న చోరీ కేసుల పైన దృష్టి పెట్టి తరుచుగా నేరలకు పాల్పడుతున్నారని వారిపట్ల రికార్డ్స్ లను ఏర్పాటు చేసుకొని సస్పెక్ట్ షీట్స్, రౌడీ షీట్స్ ఏర్పాటు చేయాలనీ అయినాను వారి పద్ధతి మార్చుకొని వారిపైన పీడీ యాక్ట్ లు నమోదు చేయాలనీ, ఈ చలాన్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా డి సి ఆర్ బి డి ఎస్ పి జానయ్య , డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ వెంకటేశం ఎస్సై లు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# 2వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె.

- సంజీవనగర్ గేట్ వరకు ర్యాలీ, ధర్నా.
- మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.




నంద్యాల ప్రతినిధి. జనవరి 4. జనవాహిణి న్యూస్.ఏపి మున్సిపల్ కార్మికుల సమ్మె2వ రోజుకు చేరింది. గురువారం నంద్యాల పట్టణ మునిసిపల్ కార్యాలయం నుండి పెద్ద సంఖ్యలో మునిసిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మకులు మునిసిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా సంజీవనగర్ గేటు వరకు వెళ్లి తిరిగి మునిసిపల్ కార్యాలయం వరకు పెద్ద సంఖ్యలో నినాదాలు చేసుకుంటూ వచ్చారు. ఈ సందర్బంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతల మోహన్ రావ్, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, ట్రెజరర్ ప్రసాద్ లు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ఔట్ సోర్సింగ్ లో పనిచేయుచున్న పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగ ఉద్యోగ, కార్మికులను, డ్రైవర్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులను, పార్క్ వర్కర్లను, స్కూల్ స్వీపర్లను, టాయిలెట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు ధరలకనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలివ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లలు విధుల్లో మరణిస్తే 30 లక్షల రూపాయలు, ప్రమాదాల బారిన పడితే 10 లక్షల రూపాయలు చెల్లించాలని, టైం స్కేల్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆయా కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగరపంచాయితీ జనాబాకు తగ్గట్టుగా మున్సిపల్ కార్మికులు పిహెచ్, నాన్ పిహెచ్ వర్కర్లను నియమించాలని, కోవిడ్ 19 విపత్తులో పారిశుధ్య పనులకు తీసుకున్న కార్మికులను యధావిధిగా కొనసాగించి, సాంఘిక భద్రత కల్పించాలని, డ్రైవర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు, ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న వారికి స్కూలు స్వీపర్లకు, టాయిలెట్ వర్కర్లకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, కరోనా విపత్తులో మరణించిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యాభై లక్షల రూపాయలు ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలిచ్చి, సాంఘిక భద్రత కల్పించి అఫ్కాస్ లో చేర్చాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలాని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి.శ్రీనివాసులు, భూమిని శ్రీనివాసులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రంజిత్, కార్యదర్శి ప్రతాప్, సహాయ కార్యదర్శి శివరాముడు, నాయకులు మస్తానయ్య, మద్దయ్య, లక్ష్మమ్మ మద్దిలేటి చిన్నమ్మ లలితమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 150 కోట్లతో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు

## రెండు లక్షలు మాఫీ చేస్తాం..







తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 4 (జనవాహిని న్యూస్):వికారాబాద్ నియోజకవం్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు గురువారం మర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రభుత్వ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో సాధ్యమైనంత వరకు అర్హులైన ప్రతి ఒక్కరు ఆరవ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని , ప్రస్తుతం అందుబాటులో లేని వారికి తిరిగి నాలుగు నెలల తర్వాత దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అర్హులందరూ వినియోగించుకోవాలని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు.లబ్ధిదారులకు నష్టం వాటిల్లకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ 98 చెక్కులను యధావిధిగా అందజేయడం జరుగుతుందని, మునుముందు లక్ష 116 తో పాటు తులం బంగారము లేదా లక్షా అరవై వేల రూపాయల చెక్కులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రతి పేద ఇంటికి చేరేలా అమలు పరుస్తామని ఆయన అన్నారు. తెల్ల రేషన్ కార్డు లేని వారు కూడా ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేపడుతామని, అదేవిధంగా రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరానికి 15 వేల రూపాయలు చొప్పున అందిస్తామని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు. రైతు భరోసా పథకం కౌలు రైతుల కూడా వర్తిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అందించే బాధ్యత నాపై ఉందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలోని రోడ్ల ఏర్పాటుకు 300 కోట్లు నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదనంగా రోడ్ల నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వానికి 150 కోట్ల రూపాయల మంజూరుకై ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన గ్రామసభ అనంతరం శాసనసభ సభాపతి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహబూబాబీ , ఆర్డీవో విజయ కుమారి, మండల ప్రత్యేక అధికారి అనిత, జడ్పిటిసి మధుకర్, ఎంపీపీ బట్టు లలిత, ఎంపీటీసీ సంగీత, పిఎసిఎస్ చైర్మన్ ప్రవీణ్ , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈకో టూరిజం గా అనంతగిరి అభివృద్ధి

- 213 ఎకరాల్లో వివిధ అభివృద్ధి పనులు



వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 4 (జన వాహిని న్యూస్):213 ఎకరాలలో అనంతగిరి గుట్టను ఈకో టూరిజం క్రింద అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులు, ఎల్ అండ్ టి ప్రతినిధులతో ఈకో టూరిజం అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతగిరి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి కొరకు 213 ఎకరాల విస్తీర్ణంలో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో కాటేజీలు, రోడ్లు, పార్కింగ్, కన్వెన్షన్ సెంటర్, ట్రాకింగ్ పాయింట్, అడ్వెంచర్ టూరిజం లాంటి ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనితో పాటు అనంతగిరి పద్మనాభ స్వామి దేవస్థానం, సర్పంచ్ పల్లి ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. కోటిపల్లి ప్రాజెక్టుతో సమానంగా సర్పన్ పల్లి ప్రాజెక్టును కూడా టూరిజంలో భాగంగా అభివృద్ధి పరచాలన్నారు. హైదరాబాద్ నుండి అనంతగిరి 80 కిలో మీటర్ల దూరంలో ఉన్నందున, పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, రోజుకు కనీసం 5000 మంది పర్యాటకులు సందర్శించవచ్చని, 1000 మంది వరకు రాత్రిపూట బస చేసే అవకాశం ఉన్నందున, దీనికి తగ్గట్టుగా పార్కింగ్ తో పాటు అవసరమైన మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్తు లాంటి అన్ని సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులు, ఎల్ అండ్ టి ప్రతినిధులతో కలిసి చేపట్టాల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్, టూరిజం అధికారి హనుమంతరావు, మిషన్ భగీరథ గ్రిడ్ ఈ ఈ చలమారెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి మాధవిలతో పాటు ఎల్ అండ్ టి ప్రాజెక్టు మేనేజర్ సుమలత వారి బృందం సభ్యులు పాల్గొన్నారు.

# వెలుగోడు మండలంలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్.!

- వైసిపిని వీడి టిడిపిలో చేరిన గుంతకందాల గ్రామస్థులు.



వెలుగోడు. జనవరి 4. జనవాహిణి న్యూస్.మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారి సమక్షంలో టిడిపిలో చేరిన గుంతకందాల గ్రామస్థులు. 50 ఎస్టీ కుటుంబాలు, 20 మైనార్టీ కుటుంబాలు. వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు నాయక్, స్వామి నాయక్ (మాజీ సర్పంచ్), లక్ష్మణ్ నాయక్, మున్ని నాయక్ లతో పాటు 50 ఎస్టీ కుటుంబాలను మరియు మైనార్టీ నాయకులు చిన్న మౌలాలి, హుసేన్ సాహెబ్, నురుల్లా, చిన్న ముర్తుజా లతో పాటు 20 మైనార్టీ కుటుంబాలను కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.


# బాల అకాడమీ పాఠశాలలో జరుపుకున్న ప్రపంచ అంధుల దినోత్సవం.



నంద్యాల ప్రతినిధి. జనవరి 4. జనవాహిణి న్యూస్.స్థానిక నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాలకాడమీ పాఠశాలలో జనవరి 4వ తేదీన అనగా గురువారం ప్రపంచ అంధుల దినోత్సవం జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 4న ప్రపంచంలో కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఈ రోజున జరుపుతారు. ప్రపంచంలో సుమారు 4వేలకు పైగా లిఖిత భాషలు ఉన్నాయి వాటిలో అంధుల కోసం ఉన్న రాతలు చాలా తక్కువ ఆ కొన్నింటిలో ఎక్కువ మంది అంధులు ఉపయోగిస్తున్న లిపి బ్రెయిలీ లిపి.చూపు ఉన్నవారు ఏ భాష అయినా తేలికగా నేర్చుకోగలరు మరి చూపు లేని వారి పరిస్థితి ఏమిటి? అలాంటి వారికి చుక్కానిలా మారింది ఈ బ్రెయిలీ లిపి అని విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత గారు మరియు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నాము

## ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు.



నంద్యాల ప్రతినిధి. జనవరి 4. జనవాహిణి న్యూస్.జిల్లా పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించిన పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా దివంగత ప్రియతమ మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి తనయ షర్మిల గారు కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మీద అభాండాలు మోపి తన చీకటి వ్యాపారాలు చేయడానికి మోడీతో,చేతులు కలిపి దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడు. నిజాలు తెలుసుకున్న షర్మిల గారు దేశంలో అతి పెద్ద లౌకిక వాద ప్రజాస్వామ్య పార్టీలోకి చేరడం సుభపరినామం. ఈ సందర్భంగా పార్టీకి దూరంగా ఉన్న నాయకులు మేదావులు ప్రజాస్వామ్య వాదులు అందరూ పార్టీలోకి రావాలని ఆహ్వానం పలికారు. రాబోయే కాలంలో వైఎస్సార్ గారి ఆశలు, ఆశయాలు కొనసాగించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతామని అన్నారు. రాహుల్ గాంధీ గారిని 2024 లో ప్రధానమంత్రి గా చేయడమే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు,పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య,జిల్లా కోశాధికారి ఎస్ వైడి.ప్రసాద్,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్,మైనార్టీ నాయకులు ఫరూక్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 వేలకోట్లు అప్పు చేసిన 'రిచ్‌డాడ్ పూర్‌డాడ్' పుస్తక రచయిత.. కారణం ఇదేనా..

రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తకం అన్న వెంటనే చాలా మందికి ఆర్థిక పాఠాలు, గుడ్ డెట్-బ్యాడ్ డెట్, స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు, వాటి ప్రయోజ నాలు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి, వ్యాపారం..ఇలా చాలా అంశాలు గుర్తుకొస్తాయి. 1997లో ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ పుస్తకం దాదాపు 4 కోట్ల కాపీలు అమ్ముడైంది. అయితే ఈ పుస్తకం రచయిత రాబర్ట్‌టి కియోసాకి ప్రస్తుతం అప్పుల్లో ఉన్నారంటూ ఆయనే స్వయంగా చెప్పడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఆయన ఎందుకు అప్పు చేయాల్సి వచ్చిందో ఈ కథనంలో తెలుసుకుందాం.రాబర్ట్‌టి కాయోసా ఇన్‌స్టా వేదికగా ఓ రీల్ పోస్ట్ చేశారు. అందులో ఆస్తులు, రుణాల మధ్య వ్యత్యాసం గురించి మాట్లాడారు. 'మన చుట్టూ ఉన్నవాళ్లు చాలా మంది విలాసాల కోసం అప్పు చేస్తారు. కానీ నేను మాత్రం ఆస్తులను కొనడానికి అప్పు చేస్తాను. ఫెరారీ, రోల్స్ రాయల్స్ వంటి విలాసవంతమైన వాహనాలు అప్పు. అవి ఆస్తులు కావు. సంపాదనను డబ్బు రూపంలో ఆదా చేయను. ఆ మొత్తాన్ని వెండి, బంగారం రూపంలో మారుస్తాను. పెట్టుబడుల్లో భాగంగా నేను చేసిన అప్పు 1.2 బిలియన్ డాలర్ల(రూ.10 వేల కోట్లు)కు చేరింది' అని ఆయన చెప్పారు. పెట్టుబడుల రూపంలో తాను చేసిన అప్పే ఆయన ఆస్తి అని కియోసాకి అన్నారు.కియోసాకి తన పుస్తకంలో పెట్టుబడులకు సంబంధించి వివరంగా చెప్పారు. అత్యవసర వస్తువులు, అవసరమైన వస్తువులు, అనవసరమైన వస్తువులు అంటూ విభజించుకుని డబ్బు వెచ్చించాలని చెప్పారు. డబ్బును మరింత పెంచేలా పెట్టుబడిపెట్టేందుకు

# అధికారంలోకి రాగానే ఇస్తానన్న 3000 పించను దిగిపోయే ముందు ఇచ్చి పింఛనుదారులను మోసం చేసిన జగన్ రెడ్డి...నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు సుందర్, చందు.

- వృద్దులను, వితంతువులను, వికలాంగులకు 4 తారీకు అవుతున్న కానీ అందని పింఛన్




నంద్యాల ప్రతినిధి. జనవరి 4. జనవాహిణి న్యూస్.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్టుగానే జగన్ రెడ్డి పింఛనుదారులను కూడా మోసం చేశాడని, అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయల పెన్షన్ ఇస్తానని చెప్పి సంవత్సరానికి 250 పెంచుతూ ఎన్నికలను దగ్గర చేసుకుని పెన్షన్ 3000 ఇచ్చి వృద్ధులను వితంతువులను వికలాంగులను మోసం చేశాడని నంద్యాల జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగు సుందర్,చందు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పెన్షన్ 3000 ఇస్తానంటే ప్రజలు నమ్మి ఓట్లేసారని తీరా నాలుగున్నర ఏళ్ల తరువాత మూడు నెలల ముందుగా పెన్షన్లను 3000 చేసి మరోసారి ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. జగన్ ఇస్తానన్న 3 వేల రూపాయల పెన్షన్ దఫా దఫాలుగా పెంచుతూ వెయ్యి రూపాయలు పెంచడానికి నాలుగున్నరేళ్ల కాలం పట్టిందని వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు పెన్షన్ లబ్ధిదారులు ఒక్కరికి 18వేల రూపాయలు జగన్మోహన్ రెడ్డి బకాయి పడ్డాడని, దీనిని రాష్ట్ర ప్రజలు గమనించాలని ఆయన సూచించారు. కేవలం పెన్షన్ పెంచుతున్నాము అన్న మాట చెప్పడానికి కాకినాడ స్మార్ట్ సిటీ నిధులతో రెండు కోట్ల రూపాయలను ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని జనసేన నాయకులు రాచమడుగు సుందర్,చందు ప్రశ్నించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి నిర్మించిన వాటికి పేర్లు మార్చి రంగులు వేసుకుని ప్రారంభించడం తప్ప వైసిపి ప్రభుత్వం నిర్మించినవి ఏమి లేవని గత తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ పథకాల్లో 120 పథకాలను జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని, ఎటువంటి అభివృద్ధి ప్రకటన చేయకుండా సాగిన ముఖ్యమంత్రి పర్యటన ఫలితం శూన్యమని, చంద్రబాబును, పవన్ కళ్యాణ్ ను విమర్శించడానికి జగన్ రెడ్డి తాడేపల్లి నుండి కాకినాడకు వచ్చినట్టుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు సుందర్,చందు,సాయి ప్రదీప్ రెడ్డి,గురు,చిన్న,సంజీవ రాయుడు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జై భారత్ నేషనల్ పార్టీ నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ గా "రేగటి రఘు రామిరెడ్డి"



నంద్యాల ప్రతినిధి. జనవరి 4. జనవాహిణి న్యూస్.జై భారత్ పార్టీ నంద్యాల జిల్లా కోఆర్టినేటర్గా రేగటి రఘు రామిరెడ్డి నియమించి బాధ్యతలు అప్పగించినట్లు ఆ పార్టీ వ్యవస్థాపకుడు సీబీఐ మాజీ వి.వి.జేడీ లక్ష్మీనారాయణ గారు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రఘు రామిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రైతుల సమస్యల మీద పరిశోధన చేసి, ఆ సమస్యలకు సమాధానం గా "పెట్టుబడి తగ్గేలా గిట్టుబాటు ధర పెరిగేలా అప్లికేషన్ (రాజక్షేత్ర )" మూడు సంవత్సరాల క్రితం జయప్రకాశ్ నారాయణ (రిటైర్డ్ ఐఏఎస్) గారిని, జేడీ లక్ష్మీనారాయణ (రిటైర్డ్ ఐపీఎస్) గారిని మరియు ఉన్నతమైన పలువురు వ్యక్తులను వారి సలహాల కోసం చాలా సార్లు కలిసి చర్చించారు, అలాగే గత ఐదు సంవత్సరాలుగా రైతుల సమస్యలకు సమాధానంగా 1) పెట్టుబడి తగ్గేలా గిట్టుబాటు ధరలు పెరిగేలా "రాజక్షేత్ర" అప్లికేషన్.

2) 81 చిన్న తరహా పరిశ్రమలు-ఈ పరిశ్రమల ద్వారా ప్రతి కుటుంబం కి ఉపాధి కలుగుతుంది,వల్ల కర్చులు పోయి నెలకి 20,000 పైగా సంపాదించుకోవచ్చు (నిరుద్యోగ యువత చాలా వరకు తగ్గుతుంది)

3) వ్యవసాయ పర్యాటక కేంద్రం(ఫామ్ టూరిజం) ఏర్పాటు అవుతుంది.

4) వ్యవసాయ పరిశోధన కమిటీ ఏర్పాటు చేయబడుతుంది ఆ కమిటీ నాబార్డ్, ఎఫ్.పిఒ, గ్లోబల్ వ్యవసాయం అవకాశాలు మరియు ఉత్పత్తులు, ఎగుమతులు మరియు దిగుమతులు, స్టేట్ మరియు సెంట్రల్ స్కీమ్స్ విటి మీద పనిచేస్తారు, ఆ కమిటీ ప్రతి 45 రోజులకీ ఒక సారి గ్రామములో సమావేశం ఏర్పాటు చేయబడుతుంది.

5) గ్రూప్స్ కి, బ్యాంక్ జాబ్స్ మరియు ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యేవాళ్ళకు ప్రతి మండలంలో ఒక లైబ్రరీ, సందేహాలు వస్తే ఆ సందేహాలు తీర్చడానికి డిజిటల్ గా మెంటర్స్ అందుబాటులో వుంటాయి.

5) ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 9 వరకు ఆర్ఎంపి.డాక్టర్ వద్ద ప్రథను చికత్స మరియు ఎంబిబిఎస్ డాక్టర్స్ తో వీడియో లో మాట్లాడవచ్చు.

6) అలాగే విద్యార్థులకి పాఠ్య ప్రణాళికతో పాటు. కెరియర్ గైడెన్స్ విత్ కేస్ స్టడీస్, ప్రాబ్లం సాల్వింగ్ మెథడ్స్, స్పోర్ట్స్ మినీ ఫైనాన్స్ మేనేజ్మెంట్, సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్స్ నెలకి ఒక క్లాస్ లాగా ఏర్పాటు చేస్తాము.

7) ప్రతి గ్రామ సమస్యలను సేకరించి ఆ సమస్యలను తగిన కాలములోనే పరిష్కరింపబడుతుంది.

ఈ సమాధానాలతో జేడీ లక్ష్మీనారాయణ గారిని మర్యాద పూర్వకంగా విజయవాడలో కలిశారు ఆయన చర్చిస్తూ రైతుల కోసం గత ఐదు సంత్సరాలపాటు మీరు పడ్డ తాపత్రయం అభినందించాల్సిన విషయం. ఇవన్నీ మీరు చేస్తేనే బాగుంటుందని అని నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ గా నియమక ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా రఘు రామిరెడ్డి మాట్లాడుతూ రైతులకు నేను చేయాలనుకున్నది జేడీ.లక్ష్మీనారాయణ గారు ఇచ్చిన బాధ్యతలను నా అంత:కరణ తో జై భారత్ నేషనల్ పార్టి ప్రతిష్టత కు విశేష కృషి చేస్తానని, అలాగే ప్రత్యేక హెూదా కోసం ప్రతి ఒక్కరు శ్రీ పొట్టి శ్రీరాములు బ్యాడ్జెలు ధరించాలి అని విజ్ఞప్తి చేస్తున్నాను అని తెలియజేశారు.

## కేపీహెచ్బీలో నెక్సస్ మాల్ లో

# సినీతారల సందడి



అభ్యుదయం - కూకట్ పల్లి (జనవరి 04):- కేపీహెచ్బీ నెక్సస్ మాల్లో బుధవారం సినీతారలు సందడి చేశారు.

బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఇక్కడ నిర్వహించిన బంపర్ డ్రాలో నటుడు హర్షవర్ధన్ రాణే, తారలు మానస వార జాసి, తేజస్విని మాదివాడ, ప్రగన్య అయ్యగారి పాల్గొని లక్కీ కూపన్లు తీసి రూ.50 లక్షలు మరియు 30 ఆల్టో కే10 కార్ల విజేతలను ప్రకటించారు.

సెలెబ్రిటీల సెల్ఫీల కోసం యువతి యువకులు పోటీ పడ్డారు.

# భర్త చనిపోయిన మహిళ పై మరిది లైంగిక వేదింపులు

### పోలీసులు న్యాయం చేయడంలేదని బాధితురాలు ఆవేదన

### భాదిత మహిళకు న్యాయం చేయాలంటున్న స్థానికులు





అభ్యుదయం - సనత్నగర్ (జనవరి 04):- సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫతే నగర్ డివిజన్ పార్థవ బస్తిలో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన ఘటన చాలా ఆలస్య ంగా చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళ్ళితే ఫతే నగర్ డివిజన్ లోని పార్థవ నగర్ లో నివాసముంటున్న కె మాదవి గత కొన్ని సంవత్స రాలుగా తన సొంత ఇంటిలో ఉంటుంది. కాగా తన భర్త ఉండగానే తన వదిన మీద కన్నేసిన మరిది విశాల్ శారీరకంగా మరియు మానసికంగా వత్తిడికి గురి చేసాడు.అన్న బ్రతికుండా గానే ఇంత దారుణానికి వడిగట్టిన మరిది అన్న చనిపోయాక ఇంకా వత్తిడికి గురి చేసాడు. శారీరకంగా మరియు లైంగికంగా వేధించేవాడు. దానికి వదిన ససేమీరా అనడంతో మరిది తెలివిగా తన అమ్మను రంగములో దింపి తన అమ్మతో వదినను మానసికంగా హింసించమని గొడవ పెట్టుకోమని వత్తిడి చేసేవాడు. దాంతో తల్లి కనికరం లేకుండా కోడలు (కె మాదవి) ని తరచు వేధించేది. 2023 డిసెంబర్ 31 అర్ధరాత్రి మద్యం సేవించి కోడలును చావా బాదారు. అది తెలిసిన ఇరుగు పొరుగు వారు చూసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి పిర్యాదు చేయించిన ఫలితం లేక పోయింది. దాంతో చేసేది ఏమి లేక మీడియా ను ఆశ్రయించి తన గోడును వివరించారు. ఆమెతో కలిసి బస్తి వాసులు అందరు కలిసి ఏకమై ఒంటరిగా మిగిలిన బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## షర్మిల కాంగ్రెస్ పార్టీ లో చేరడం శుభ పరిమాణం

కందుకూరు: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సోదరి, వైయస్సార్ టి.పి.అధ్యక్షురాలు షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం పట్ల చింతర బోయిన నరేష్ ఆనందం వ్యక్తం చేశారు . జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మీద అభాండాలు మోపి తన చీకటి వ్యాపారాలు చేయడానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ తో చేతులు కలిపి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని పేర్కొన్నారు. నిజాలు తెలుసుకున్న షర్మిల దేశంలో అతి పెద్ద లౌకిక వాద ప్రజాస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం శుభ పరిమాణం అని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పార్టీకి దూరంగా ఉన్న నాయకులు మేదావులు ప్రజాస్వామ్య వాదులు అందరూ పార్టీలోకి రావాలని కోరుతూ, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన ను ఇంటికి పంపి , కాంగ్రెస్ పార్టీని అంధ్రప్రదేశ్ లో అధికారంలోకి తీసుకొని వచ్చే దానికి ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని ఆయన పేర్కొన్నారు.

# మహిళ దారుణ హత్య

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని పరిధిలోని ఉన్న చుట్టుగుంటలోమహిళ దారుణ హత్య వెలుగు చూసింది.


మందలపు శేషమ్మ 72 ను గొంతు కోసి దారుణంగా హత్య చేశారని సీఐ నఫీజ్ భాష వెల్లడించారు .హత్య చేసిన తరువాత మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచి తాళం వేసి వెళ్లారు .ఇరుకు పొరుగు వారికి అనుమానం వచ్చి బుధవారం రాత్రి తాళం పగలగొట్టడంతో దారుణం వెలుగు చూసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యానగర్ పంచాయతీలో గ్రామసభ ద్వారా ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ



చుంచుపల్లి జనవరి 4 చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీలో ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామసభ ద్వారా దరఖాస్తులు స్వీకరణ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల అమలకై జనవరి ఆరో తారీకు వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యానగర్ గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ ఆలోచన రాణి పర్యవేక్షణలో సర్పంచ్ గోవింద్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 2700 మంది లబ్ధిదారులకు దరఖాస్తులు అందజేయడం జరిగిందని 12 కౌంటర్లను ఏర్పాటు చేసి ఆశ వర్కర్లు అంగన్వాడీలు ఐకెపి సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని లబ్ధిదారులు ఎటువంటి రుసుములు చెల్లించఅక్కరలేదని ఉచితంగానే ఫారములు అందజేయడం జరిగిందని ఎవరైనా దరఖాస్తులు అందుకొన్నట్టయితే గ్రామ పంచాయతీ సెక్రెటరీని గాని అధికారులనికానీ సంప్రదించి దరఖాస్తు స్వీకరించి గ్రామ సభలో అందజేయాలని వారు కోరినారు. 2700 దరఖాస్తులకు గాను మొదటి రోజు 1500 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ సులోచన రాణి ఎమ్మార్వో కృష్ణ ఎంపీ ఓ సత్యనారాయణ సెక్రటరీ బాబురావు వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది అంగన్వాడీలు ఆశా వర్కర్లు ఐకెపి సిబ్బంది పంచాయతీ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు

## "పాయం" కి ఘనస్వాగతం పలికిన జింకలగూడెం మైనారిటీ సోదరులు



బూర్గంపహాడ్ జనవరి 4తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారెంటీలకు సంబంధించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేడు బూర్గంపహాడ్-అంజనాపురం విచ్చేసిన సందర్భంగా.. .మార్గంమధ్యలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని శాలువతో సత్కరించి పూలజల్లులతో ఘనస్వాగతం పలికినబట్టా విజయ్ గాంధీ-జింకలగూడెం ఆర్మీ సభ్యులు షేక్ షరీఫ్ మరియు కాంగ్రెస్ శ్రేణులు.

## అరగిద్ద గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం..!



గట్టు మండలం జనవరి 04): జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండల పరిధిలోని అరగిద్ద గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని గట్టు తాహాసిల్దార్ ధనుం జయ్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు గ్రామ ప్రజల నుండి 1400 దరఖాస్తులు అందాయని, రేషన్ కార్డుకోసం 400 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని, అభయాసం ద్వారా అందించే ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందజేయడం జరుగుతుందని అన్నారు.అర్హులైన పేదలందరికీ ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ తిరుమలేష్, పంచాయతీ సెక్రెటరీ శ్రీశైలం మరియు పంచాయతీ సెక్రెటరీ లు ఏ ఈ ఓ లు మరియు సీసీలు, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్**



చౌడపూర్ జనవరి 4: పరిగి నియోజకవర్గం, చౌడాపూర్ మండల కేంద్రంలోని మక్త వెంకటాపూర్ హిర్లవాగు తాండా, గ్రామపంచాయతీలో ప్రజాపాలన అభయ హస్తం ఆరు, గ్యారెంటీ 6 పథకాల ధరకాస్తు స్వీకరణ కార్యక్ర మంలో, మండల అధ్యక్షు లు ఎల్పటి అశోక్ కుమార్. మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఏ పథకాలు వచ్చిన నాలుగు గోడల మధ్యనే జరిగిన పాలనను తరిమికొట్టి మేము, పాలకులము సేవకులము అని ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర, కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.. మండల అధికారులు ఎం.ఆర్.ఓ ప్రభువును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.. ఈ కార్యక్రమం లో మండల లింగప్ప, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాము, మక్త వెంకటాపూర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్, పంచాయితీ కార్యదర్శి మహేష్ రెడ్డి, వార్డ్ మెంబర్ శంకర్, అంగన్వాడి టీచర్ జ్యోతి, రాములు మరియు హిర్లవాగు తండ సర్పంచ్ అనిత, గ్రామపంచాయతీ నిలియా నాయక్, వాలియా నాయక్, రాజు నాయక్, సీనియర్ నాయకులు మహిళా సోదరీమణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న మా సమస్యలు పరిష్కరించు,అని జగన్ ఫొటోతో భిక్షాటన చేసిన అంగన్వాడీలు

కుక్కునూరు జనవరి 4 కలెక్టర్ అంగన్వాడీలకు హితవు చెప్పడం మానేసి సీఎంతో చెప్పి జీతాలు పెంచాలని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ విమర్శించారు. గురువారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీ సమ్మె 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జగన్ ఫోటో పెట్టుకుని తమ సమస్యలను పరిష్కరించాలని భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ,గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం అందించి నిరంతరం సేవలు చేస్తున్న అంగన్వాడీలపై జిల్లా కలెక్టర్ అంగన్వాడీలకు హితవు పలుకుతూ ఒక లెటర్ జారీ చేశారు. ఆ లెటర్ లో ఉన్నవన్నీ పచ్చి అబద్ధాలు, 2017లో సిఐటియు ఎర్రజెండా నీడలో అంగన్వాడీలు పోరాటం చేసి వర్కర్ 10,500 హెల్పర్ 7000 లు వేతనాలు పెంచుకున్నారు. ఇప్పుడున్న జగన్ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చింది, వచ్చిన తర్వాత 1000 రూపాయలు మాత్రమే పెంచింది మొత్తం మేమే పెంచామని సిగ్గు లేకుండా డప్పు కొట్టుకుంటుందని అన్నారు.

కలెక్టర్ అంగన్వాడీలకు మనకి హితవు చెప్పడం కాదు.. సీఎం తో చెప్పి జీతాలు పెంచాలని అంతేకాని దుర్మార్గంగా అంగన్వాడీలను బెదిరించడం కాదని అన్నారు. గతంలో ఇలానే అధికారులు రాజకీయ నాయకులు మాటలు నమ్మి ఉద్యోగాలు ఉడగొట్టుకున్నారు. అదే పని ప్రస్తుత అధికారులు అంగన్వాడీలపై అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు అని విమర్శించారు. అంగన్వాడీలను బెదిరింపుల సర్కిలర్




విడుదల చేయడం కాదని,వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తే యధావిధిగా వెల్లి వారి విధులు వారు నిర్వహిస్తారు అని అన్నారు. అనంతరం సమ్మె శిబిరం వద్ద కలెక్టర్ విడుదల చేసిన సర్కులర్ కాపీని తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు కుంజ నాగలక్ష్మి, కోశాధికారి బాడిస సుజాత,కణితి మంగ,వర్సమంగ, భవాని,కస్తూరి,రమాదేవి, మహాలక్ష్మి, పార్వతి,

## మాచర్ల గ్రామం శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ( జాతర) బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



గద్వాల జనవరి 4 - గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా గట్టు మండలం మాచర్ల గ్రామంలొ జరగబోయే జాతర శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాచర్ల గ్రామ సర్పంచ్ పీజీ సిద్ది రామప్ప ఎమ్మెల్యేని ఈనెల 5వ తేదీ నుండి జరగబోయే బ్రహ్మోత్సవాలకు (జాతర) రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ది రామప్ప , కె.టి దొడ్డి మండల , వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, గట్టు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి నాయకులు పవన్ రెడ్డి , మాచర్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## అలంపూర్ శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాలు దర్శించుకున్న డిఐజి లాల్ శంకర్ చౌహాన్



అలంపూర్ జనవరి 4 :- జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాలను డిఐజి లాల్ శంకర్ చౌహాన్ దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ సాదర స్వాగతం పలికారు. ఉభయ ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు .వీరితో పాటు గద్వాల డిఎస్పి వెంకటేశ్వర్లు అలంపూర్ ఎస్సై రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలనతోనే అభివృద్ధి సాధ్యం

**- జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ**




గద్వాల జనవరి 4 (- గద్వాల నియోజకవర్గం పూ దూరు, అనం తపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం కోసం తలపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామన్నారు. అభయహస్తం కొలువుదీరిన 48 గంటలలోనే తెలంగాణ ఆడ్డబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వైద్య సాయం గ్యారంటీ లను అమలు చేశామని, మహాలక్ష్మి, రైతు భరోసా, గృహాజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని సరితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లత్తిపురం వెంకటరామిరెడ్డి, గోన్పాడు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పుడూరు ఈశ్వర్, జమ్మిచెడ్ ఆనంద్, త్రిపాల్,అచ్చన్న గౌడ్, అనంతపురం కురువ రాముడు,రాజారెడ్డి, ఇమాన్యుల్, జలీల్, రహీం, సురేష్, బ్రహ్మేశ్వర్ రెడ్డి,కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## విద్య ద్వారానే భవిష్యత్తుకు మార్గం

### వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎస్ఐ లు

బూర్గంపహాడ్ జనవరి 4 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 30వ తేదిన జరిగిన ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు, ఈ సందర్భంగా బూర్గంపాడు జూనియర్ కళాశ ాల విద్యార్థులకు భద్రాద్రి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సందీప్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు మొదటి బహుమతి సుశ్రిత, రెండవ బహుమతి మేఘన, మూడో బహుమతి సంజన అదేవిధంగా గెలుపొందిన సుస్మిత సమ్రిన్ లకు బహుమతులను స్థానిక ఎస్సై లు రాజ్ కుమార్, నాగబిక్షం చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ పునాది లాంటిది అని, ఇంటర్ లో ఎంతగా చదివితే, భవిష్యత్తు అంత అద్భుతంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు, జుదాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఒకటి రెండుసార్లు చదివిన పాఠాలను మరోసారి చదువుతూ సమయాన్ని వృధా చేయకూడదని అన్నారు. విద్యార్థులతో ఎస్ఐ రాజకుమార్ తన ఇంటర్మీడియట్ రోజులు గుర్తు చేస్తూ ఆనాటి కష్టాన్ని తెలిపారు.

## ప్రమాదవశాత్తు గుడిసె కాలిపోయిన బాధితులను పరామర్శించిన గద్వాల ఎమ్మెల్యే

### గుడిసెలు దగ్దం: 10లక్షల ఆస్తి నష్టం


కేటిదోడ్డి జనవరి 4- గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం గంగన్ పల్లి గ్రామ



పంచాయతీ పరిధిలోని శివగంగపురం శివారులో గల రెండు పూరి గుడిసెలు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యాయి. దాంతో గుడిసె వాసులంతా నిరాశ్రయులయ్యారు.ఈ విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సంఘటనస్థలానికి చేరుకొని కాలిపోయిన గుడిసె ను పరిశీలించడం జరిగింది. బాధితులను పరామర్శించారు వారి ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వపరంగా ఆదుకొని బాధితులకు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఎమ్మార్వో కు ఫోన్ ద్వారా వివరించారు వెంటనే వారిని కుటుంబ సభ్యులను ప్రభుత్వం తరపున ఆదుకొనే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆధారపడకండి అన్ని విధాలుగా అండగా ఉంటానని బాధితులకు భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంబు రామన్ గౌడు, జెడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు, ప్రతాప్ రెడ్డి, రాజేష్, వెంకటన్న గౌడ్, నర్సింహులు, కృష్ణ, గోపి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## జియోదే హవా.. రెండో స్థానంలో ఎయిర్‌టెల్




ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో యూజర్లను ఆకట్టుకోవడంలో మరోసారి ముందు వరుసలో నిలిచింది.ఎప్పటిలానే కస్టమర్లను పెంచుకోవటంలో తన హవా కొనసాగిస్తోంది. భారతీ ఎయిర్‌టెల్ కూడా కస్టమర్లను పెంచుకోగా.. వొడాఫోన్ ఐడియా మాత్రం పెద్ద ఎత్తున సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది. 2023 అక్టోబర్ నెలకు సంబంధించి ట్రాయ్ వెలువరించిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది.మస్క్ కొనుగోలు తర్వాత 'ఎక్స్' విలువ 71% పతనం!అక్టోబరులో జియో 31.59 లక్షల మంది కొత్త కస్టమర్లను తన నెట్‌వర్క్‌లోకి చేర్చుకుందని ట్రాయ్ పేర్కొంది. దీంతో సెప్టెంబరులో 44.92 కోట్లుగా ఉన్న జియో చందాదారుల సంఖ్య అక్టోబర్ నాటికి 45.23 కోట్లకు చేరిందని తెలిపింది. ఇక ఎయిర్‌టెల్ 3.52 లక్షల కొత్త సబ్‌స్క్రైబర్లతో అక్టోబర్ నాటికి తన మొత్తం సబ్‌స్క్రైబర్ల సంఖ్యను 37.81 కోట్లకు పెంచుకుంది. అదే సమయంలో వొడాఫోన్ ఐడియా నుంచి 20.44 లక్షల మంది యూజర్లు ఇతర నెట్‌వర్క్‌లకు వెళ్లారని ట్రాయ్ పేర్కొంది. దీంతో వీఐ చందాదారుల సంఖ్య 22.54 కోట్లకు తగ్గింది.

# దలాల్ స్ట్రీట్‌లో కొనుగోళ్ల కళ..



ముంబయి: దలాల్ స్ట్రీట్ మళ్లీ లాభాలతో కళకళలాడింది. గత రెండు సెషన్లలో వరుస నష్టాల నుంచి తేరుకున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం రాణించాయి.అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ.. దేశీయంగా మదుపర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించింది. కంపెనీల అక్టోబరు-డిసెంబరు త్రైమాసిక ఫలితాలపై సానుకూల అంచనాలు వెలువడుతున్న నేపథ్యంలో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్ దాదాపు **500** పాయింట్లు ఎగబాకగా.. నిఫ్టీ **21,650** మార్క్ పైన స్థిరపడింది.

రోజంతా లాభాల్లోనే..

ఈ ఉదయం **71,678.93** వద్ద ఉత్సాహంగా ప్రారంభమైన సెన్సెక్స్ . ట్రేడింగ్ ఆద్యంతం అదే జోరును కొనసాగించింది. ఒక దశలో **71,954** వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరకు **490.07** పాయింట్ల లాభంతో **71,847.57** వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా **141.26** పాయింట్లు ఎగబాకి **21,658.60** వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ **8** పైసలు లాభపడి **83.22** వద్ద ముగిసింది.

రంగాల వారీగా రియల్టీ సూచీ అత్యధికంగా **6.6**శాతం మేర లాభపడింది. విద్యుత్ రంగ సూచీ **2** శాతం పెరిగింది. బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, చమురు, గ్యాస్ రంగ సూచీలు **0.5-1** శాతం మేర లాభపడ్డాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, ఎన్టీపీసీ, ఓఎన్జీసీ, టాటా కన్స్యూమర్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించగా.. భారత్ పెట్రోలియం, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హీరో మోటార్స్ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి.

# ఎలక్ట్రిక్ వెహికల్స్ కొనుగోలుపై కొత్త సబ్సిడీ..

## మహిళలకు అదనపు రాయితీ!

మాన్యుఫ్యాక్షరింగ్ ఎలక్ట్రిక్ వెహికల్స్)ను తీసుకువచ్చే దిశగా అడుగులు వేస్తోంది.ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ వెహికల్ సబ్సిడీ కోసం రూ.26,400 కోట్లు కేటాయించాలని మంత్రిత్వ శాఖ ఆలోచిస్తోంది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.



కేంద్రం కేటాయించనున్న రూ.26400 కోట్లలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల కోసం రూ.8158 కోట్లు, ఎలక్ట్రిక్ బస్సులు కోసం రూ. 9,600 కోట్లు, ఎలక్ట్రిక్ త్రీవీలర్ల కోసం రూ.4,100 కోట్లు కేటాయించనున్నట్లు తెలుస్తోంది. కొనుగోళ్లపై అందించే రాయితీ మాత్రమే కాకుండా టెక్నాలజీ డెవలప్‌మెంట్, ట్రయల్ రన్ వర్క్స్ కోసం ఈ పథకంలో భాగంగానే నిధులు కేటాయించాలన్నది కేంద్రం ఆలోచన. మొత్తంగా రూ.33వేల కోట్లను మూడో దశకు కేటాయించే అవకాశం ఉంది.

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాలను ప్రోత్సహించడానికి.. కేంద్ర ప్రభుత్వం ఫేమ్ 2 సబ్సిడీ పథకాన్ని 2019 ఏప్రిల్ 1న తీసుకువచ్చింది. ఈ సబ్సిడీ కింద టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్‌కు వర్తించేలా చేశారు. ఈ స్కీమ్ అమలులోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే లెక్కకు మించిన వాహనాలు సేల్ అయ్యాయి.

కొన్ని సంస్థలు చేసిన అవకతవకల వల్ల.. ఇప్పటికే కొన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు ఫేమ్ 2 సబ్సిడీ నిలిపివేశారు. కాగా 2024 మార్చి 31 నాటికి ముగుస్తుంది. దీనిని సృష్టిలో ఉంచుకుని ఫేమ్ 3 స్కీమ్ తీసుకురావడానికి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇది కూడా రెండు దశల్లో అమల్లోకి రానున్నట్లు సమాచారం. ఫేమ్ 3 స్కీమ్ కింద వాహనాలను మహిళల పేరుతో రిజిస్టర్ చేస్తే 10 శాతం అదనపు సబ్సిడీ కూడా ఇవ్వనున్నట్లు కేంద్రం యోచిస్తోంది.



## వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్-2023 నామినీస్‌గా ముగ్గురు టీమిండియా క్రికెటర్లు

ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2023 నామినీస్ జాబితాను ఇవాళ (జనవరి 4) ప్రకటించింది. అవార్డు రేసులో ఏకంగా ముగ్గురు టీమిండియా ఆటగాళ్లు ఉండటం విశేషం. ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్‌కప్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన విరాట్ కోహ్లి, మొహమ్మద్ షమీతో పాటు గతేడంతా వన్డేల్లో అద్భుతంగా రాణించిన శుభ్‌మన్ గిల్ ఈ ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డు కోసం పోటీపడనున్నారు. వీరితో పాటు న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ రేసులో నిలిచాడు. మిచెల్ సైతం గతేడంతా వన్డేల్లో అద్భుతంగా రాణించడంతో పాటు వరల్డ్‌కప్ 2023లోనూ చెలరేగిపోయాడు. కాగా, ఐసీసీ నిన్న మెన్స్ టీ20 ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ (2023), మెన్స్ ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ (2023) అవార్డుల కోసం నామినీస్ జాబితాను ప్రకటించింది. టీ20 ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రేసులో టీమిండియా విధ్వంసకర ఆటగాడు సూర్యకుమార్ యాదవ్‌తో పాటు జింబాబ్వే ఆటగాడు సికందర్ రజా, న్యూజిలాండ్ ఆటగాడు మార్క్ చాప్‌మన్, ఉగాండ ఆటగాడు అల్పేశ్ రామ్‌జనీ ఉండగా.. ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రేసులో టీమిండియా అప్‌కమింగ్ స్టార్ యశస్వి జైస్వాల్‌తో పాటు న్యూజిలాండ్ ఆటగాడు రచిన్ రవీంద్ర, సౌతాఫ్రికా పేసర్ గెరాల్డ్ కొయెట్జీ, శ్రీలంక పేసర్ దిల్షన్ మధుషంక నిలిచారు. గతేడాది ఆయా విభాగాల్లో ప్రదర్శన ఆధారంగా ఐసీసీ నామినీస్ జాబితాను ఎంపిక చేసింది.

# బ్యాటింగ్‌లో విఫలం..

## ఈజీ క్యాచ్ వదిలేశాడు.. బాబర్ రియాక్షన్ వైరల్



ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో పాకిస్తాన్ ఫీల్డింగ్ తప్పిదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తొలి రెండు మ్యాచ్‌లలో సులువైన క్యాచ్‌లు వదిలేసి పాక్ భారీ మూల్యం చెల్లించిన విషయం తెలిసిందే. పెర్త్ టెస్టులో ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా ఇచ్చిన ఈజీ క్యాచ్‌ను పాకిస్తాన్ ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ జారవిడిచాడు. అదే విధంగా.. మెల్‌బోర్న్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ డేవిడ్ వార్నర్ క్యాచ్‌ను వదిలేశాడు. ఇలా కీలక సమయాల్లో ఇద్దరు స్టార్ ఆటగాళ్లను పెవిలియన్‌కు పంపే ఛాన్స్ మిస్ చేసుకున్న పాకిస్తాన్.. ఆయా మ్యాచ్‌లలో 360, 79 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.తద్వారా సిరీస్ కోల్పోవడమే గాకుండా కంగారూ గడ్డపై వరుసగా 16 టెస్టుల్లో ఓడి తమ చెత్త రికార్డును మరింత పదిలం చేసుకుంది. ఈ నేపథ్యంలో సిడ్నీలో జరుగుతున్న మూడో టెస్టులోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని పాకిస్తాన్ భావిస్తోంది.ఇందులో భాగంగా బుధవారం మొదలైన మ్యాచ్‌లో టాస్ గెలిచిన షాన్ మసూద్ బృందం తొలుత బ్యాటింగ్ చేసి.. 313 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ క్రమంలో మొదటిరోజు ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా ఆరు పరుగులు చేసింది.

ఈ నేపథ్యంలో 6/0తో రెండో రోజు ఆట మొదలుపెట్టిన ఆసీస్‌ను ఆరంభంలోనే దెబ్బకొట్టే ఛాన్స్ పాకిస్తాన్‌కు వచ్చింది. గురువారం నాటి ఆటలో పద్నాలుగో ఓవర్ రెండో బంతికి ఆమిర్ జమాల్ బౌలింగ్‌లో వార్నర్ ఇచ్చిన ఈజీ క్యాచ్‌ను సయీమ్ ఆయుబ్ మిస్ చేశాడు. వార్నర్ బంతిని గాల్లోకి లేపగా ఫస్ట్‌స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న ఆయుబ్.. బాల్‌ను రెండు చేతులతో ఒడిసిపట్టినట్టే పట్టి జారవిడిచేశాడు. దీంతో పక్కనే ఉన్న బాబర్ ఆజం తీవ్రఅసహనానికిగురయ్యాడు. సులువైన క్యాచ్ వదిలేయడంతో లైఫ్ పొందిన వార్నర్ మరోసారి ప్రమాదకారిగా మారుతాడేమోనన్న భయంతో తలపట్టుకుని కూర్చున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

ఈ నేపథ్యంలో ?వార్నర్ క్యాచ్ మిస్ చేసిన పాక్ అరంగేట్ర బ్యాటర్ సయీమ్ ఆయుబ్‌పై సొంత జట్టు అభిమానులే ఫైర్ అవుతున్నారు. బ్యాటర్‌గా విఫలమయ్యావు.. ఫీల్డింగ్ చేయడం కూడా రాదా అంటూ ట్రోల్ చేస్తున్నారు. కాగా సిడ్నీ మ్యాచ్‌తో టెస్టుల్లో అరంగేట్రం చేసిన ఆయుబ్.. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్‌గా వెనుదిరిగాడు. ఇదిలా ఉంటే.. ఆయుబ్ క్యాచ్ చేసే సమయానికి వార్నర్ 20 పరుగులతో ఆడుతున్నాడు. అయితే, 24.3వ ఓవర్ వద్ద ఆగా సల్మాన్ బౌలింగ్‌లో బాబర్ ఆజంకు క్యాచ్ ఇచ్చి వార్నర్(34) వెనుదిరిగాడు.


## చరిత్ర తిరగరాసిన భారత్-సౌతాఫ్రికా రెండో టెస్ట్ మ్యాచ్




**కేప్‌టౌన్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్ పలు రికార్డులను కొల్లగొట్టింది. కేవలం ఒకటిన్నర రోజుల్లోనే (నాలుగున్నర సెషన్లు) ముగిసిన ఈ మ్యాచ్..టెస్ట్ క్రికెట్ చరిత్రలో బంతుల పరంగా అత్యంత వేగంగా ముగిసిన మ్యాచ్‌గా రికార్డు సృష్టించింది. ఈ మ్యాచ్ కేవలం 642 బంతుల్లోనే ముగియగా.. గత రికార్డు 656 బంతులుగా ఉండింది. 1932లో ఆస్ట్రేలియా-సౌతాఫ్రికా మధ్య మెల్‌బోర్న్‌లో జరిగిన మ్యాచ్ ఈ మ్యాచ్‌కు ముందు వరకు టెస్ట్‌ల్లో బంతుల పరంగా అత్యంత వేగంగా ముగిసిన మ్యాచ్‌గా ఉండింది. ఈ జాబితాలో వెస్టిండీస్-ఇంగ్లండ్ మధ్య 1935లో జరిగిన మ్యాచ్ మూడో స్థానంలో (672 బంతుల్లో) ఉండగా.. ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య 1888లో జరిగిన మ్యాచ్ నాలుగో స్థానంలో (788), ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య 1888లో జరిగిన మ్యాచ్ (లార్డ్స్) ఐదో స్థానంలో (792) ఉన్నాయి.**

**ఇదిలా ఉంటే, కేప్‌టౌన్ టెస్ట్‌లో పేసర్లు విజృంభించడంతో టీమిండియా చారిత్రక విజయం? సాధించింది. 79 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 3 వికెట్లు కోల్పోయి ఛేదించి, 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఫలితంగా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ 1-1తో సమంగా ముగిసింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా.. సిరాజ్ (9-3-15-6) విజృంభణ ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో 55 పరుగులకు కుప్పకూలగా... భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులకు పరిమితమైంది.**



# గుంటూరు కారంలో మీనాక్షి లుక్ విడుదల


'గుంటూరు కారం'లో ఇద్దరు హీరోయిన్లు ఉన్నారు. అయితే... ఇప్పటి వరకు శ్రీ లీల మాత్రమే హైలైట్ అవుతూ వచ్చారు. 'కుర్చీ మడతపెట్టి...' పాట గానీ, అంతకు ముందు వచ్చిన 'ఓ మై బేబీ'లో గానీ సూపర్ స్టార్ మహేష్ బాబుతో పాటు ఆమె స్టెప్పులు వేశారు. సినిమాలో శ్రీ లీలతో పాటు మరొక హీరోయిన్ కూడా ఉన్నారు. ఇవాళ ఆమె లుక్ విడుదల చేశారు. గుంటూరు కారం' సినిమాలో మహేష్ బాబు సరసన మరొక కథానాయికగా మీనాక్షి చౌదరి నటించారు. ఇవాళ ఆమె ఫస్ట్ లుక్ విడుదల చేశారు. రాజీ పాత్రలో ఆమె నటిస్తున్నట్లు తెలిపారు. రమణ పాత్రలో మహేష్ నటిస్తున్న సంగతి తెలిసిందే. రమణతో రాజీ అంటూ లుక్ విడుదల చేశారు. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, శ్రీలీలా ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం గుంటూరు కారం టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన 'కుర్చీ మడతపెట్టి..' పాట పర్‌ఫెక్ట్ మాస్ నంబర్‌గా ఆకట్టుకుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మీనాక్షి చౌదరి లంగావోణీలో ఉండగా.. మహేష్ భుజంపై చేతులు వేసి క్యూట్ లుక్‌లో కనిపిస్తుంది.




# రవితేజ ఈగిల్ విడుదల వాయిదా పడిందా?

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం ఈగల్ సంక్రాంతి బరినుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కార్తీక్ ఘట్టమనేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ మూవీలో అనుపమపరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.

. కావ్య థాపర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. సంక్రాతి కానుకగా ఈ సినిమాను జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈగల్ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈగల్ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. ఇక ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ ఒక్క కట్ కూడా చెప్పకపోవడం విశేషం. అయితే ఈ సినిమా వాయిదా పడనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ విషయమే సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇప్పటికే సంక్రాంతికి బాక్సాఫీసు వద్ద మహేష్ బాబు 'గుంటూరు కారం', వెంకటేష్ 'సైంధవ్' సినిమాలు థియేటర్‌లు బుక్ చేసుకోగా.. ఉన్న కొన్ని థియేటర్‌లను 'హనుమాన్' దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఈగల్ విడుదల అవ్వడం ఆ మూవీకి పెద్ద మైనస్ అవుతుందని.. దీనిని వాయిదా వేసుకోవడమే బెటర్ అని నిర్ణయించినట్లు చెపుతున్నారు.





# నేడు విడుదల కానున్న భీమా టీజర్

టాలీవుడ్ మాచో స్టార్ గోపీచంద్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయగా.. అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. భీమా టీజర్‌ను ఈ నెల 5న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. తాజాగా ఈ టీజర్ టైంను కూడా చిత్రబృందం ప్రకటించింది.

రేపు మధ్యాహ్నం 1.11 గంటలకు టీజర్‌ను వదలనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఈ సినిమాలో గోపీచంద్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తుండగా.. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. 'సలార్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నాడు.

# పవర్‌ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కాజల్



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సత్యభామ'. ఇందులో కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్కా సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుందీ సినిమా. ఈ సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్‌ను కంప్లీట్ చేసినట్లుగా మేకర్స్ తెలిపారు. 35 రోజుల పాటు సాగిన ఈ షెడ్యూల్‌తో సినిమా చిత్రీకరణ 90శాతం పూర్తయ్యింది. ఈ షెడ్యూల్‌లో హ్యూజ్ యాక్షన్ సీన్స్‌ను కాజల్ అగర్వాల్‌పై ÷ట్ మాస్టర్ సుబ్బు చిత్రీకరించినట్లుగా మేకర్స్ ప్రకటించారు. కాజల్ గతంలో ఎప్పుడూ కనిపించని యాక్షన్ మోడ్‌లో ఈ 'సత్యభామ'లో కనిపించబోతోంది. కాజల్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ యాక్షన్ సీక్వెన్సులు కంప్లీట్ చేసిందని.. సినిమాలో ఈ పోరాట ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని టీమ్ నమ్ముతోంది. ఇక ఈ సినిమా బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేసి త్వరలోనే ప్రమోషన్స్‌ను, అలాగే విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.

# హనుమాన్ ప్రీ రిలీజ్ వేడుకులకు అంజనీపుత్రుడు




జాంబిరెడ్డి ఫేమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'హనుమాన్' భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఇండియన్ తొలి ఒరిజినల్ సూపర్‌హీరో మూవీగా ఈ చిత్రం రానుంది. తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. కె.నిరంజన్ రెడ్డి నిర్మాత. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇక తెలుగు, తమిళంతో పాటు దాదాపు 12 భాషల్లో ఈ సినిమాను గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్‌లో పెద్ద ఎత్తున ప్రీ రిలీజ్ వేడుకను ఎ÷-లాన్ చేశారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన టీజర్, ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లకు ఊహించని స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. దాంతో ప్రీ రిలీజ్ వేడుకను కూడా అదే స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. దానికోసం హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ హాల్‌ను ఎంచుకున్నారు. ఈ నెల7న మెగా ప్రీ-రిలీజ్ ఉత్సవ్ పేరిట ఈ వేడుక జరుగనుండగా.. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో అధికారికంగా వెల్లడిస్తూ.. కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు.